Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

ప్రజాశక్తి

Vol. 5, no. 1

(Jul. 5, 1944)

బెజవాడ, 1944

Record no. 683

Prajāśakti

Vol. 5, no. 1

(Jul. 5, 1944)

Bejavāḍa, 1944

Record no. 683

Regd. No. M. 4486 0-2-0

ప్రజాశక్తి

భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 5 సంచిక 1 | : సంపాదకవర్గం : మద్దుకూరి చంద్రశేఖరరావు (సం) కంభంపాటి సత్యనారాయణ ★ పుచ్చలపల్లి సుందరయ్య తుమ్మల వెంకటరామయ్య చలసాని వాసుదేవరావు | బుధవారం 5-7-44

దేశభక్తుని సందేశం

★

నేను జరుగుచున్న మంతల్రపరం ఆహారసభకు అనారోగ్యముచేత రాజాలనందుకు చింతించుచున్నాను. ఇప్పటి దేశపరిస్థితులను పరిశీలించిన ప్రతివారికి ఆహారసమస్యకన్న క్లిష్టమైన సమస్య మరియొకటి లేదని స్పష్టమగుచున్నది. తిండి గింజలును, ఇతర ఆహారపదార్థములును దొరకకపోవుటవలన అన్నివర్గముల ప్రజలకు అపారమైన కష్టము సంప్రాప్తమైనది. పట్టణ ప్రాంతములు, పల్లె ప్రాంతములు, అను భేదముకూడా లేకన్ని కనబడుచున్నది. డబ్బు ఉన్నవారికైనను వస్తువు దొరకుట దుస్సాధ్యము. ఇక ఈ విషయము చెప్పనేల? పట్టణవాస్తవ్యులకంటె పల్లెటూరిప్రజల పరిస్థితి వర్ణనాతీతము.

ఈ సమస్య పరిష్కారము ప్రభుత్వముచేతనే కావలసియున్నది. ఇప్పుడు ప్రభుత్వము చేయుచున్న ప్రయత్నము అసంతృప్తిగానున్నది. ముగా జాతీయప్రభుత్వస్థాపన జరిగిననేకాని సమస్య సంపూర్ణముగా పరిష్కారము కానేరదని దేశమున రాజకీయపక్షములన్నియు ఉద్ఘోషించుచున్నవి. కాని అది ఎప్పటికి సిద్ధించునో చెప్పుటకు సాధ్యము కాకయున్నది.

కావున, ఇప్పటికి ప్రజలకష్టముల నివారణనిమిత్తము ప్రజలలో పలుకుబడి కలిగి ఉదారస్వభావులైన ప్రముఖులు బాధ్యతవహించి తగినమార్గము అవలంబించుట అత్యంతావశ్యకము. అట్టి ఉద్దేశ్యముతో జరుగు సమావేశమైన సభా జయప్రదమగును గాకయని కోరుచున్నాను.

కొండ వెంకటప్పయ్య

★ ఆహార సమస్యపై

దేశభక్తుల ఐక్యసమీకరణ

గుంటూరుజిల్లా ఆహారమహాసభచూపినమార్గం

జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండివచ్చిన పెద్దలు, ప్రజాసేవకులు 160 మంది జూన్ 25 వ తేదీ సాయంత్రం 5 గంటలకు గుంటూరుటౌన్‌హాలులో సమావేశమయ్యారు. జిల్లాలో రోజురోజుకూ తీవ్రరూపం దాలుస్తున్న ఆహార పరిస్థితులన్నీ గురించి చర్చించేందుకు, సమగ్రమైన కార్యక్రమంతో సమస్యను పరిష్కరించటానికి, పనిచేయగల ప్రజా ఆహారకమిటీని యేర్పర్చేందుకు యీ సమావేశం జరుగుతోంది. వచ్చిన ప్రతినిధుల్లో యెక్కువభాగం ఇదివరలోనే తమతమ ప్రాంతాల్లో ప్రజలు నెదుర్కొంటున్న యీ క్లిష్టసమస్యపై కృషిచేస్తూ ప్రజలకు తోడ్పడుతూన్న అనుభవశాలురే. పల్నాడు క్షామనివారణకమిటీ తరపున, బాపట్ల, నర్సారావుపేట, సత్తెనపల్లి, తెనాలి పట్టణాల ఆహారకమిటీల తరఫున, ఒంగోలు తాలూకాలో మలేరియా నివారణకై యేర్పడ్డ ప్రజాసంస్థ తరపున ప్రతినిధులువచ్చి పాల్గొన్నారు. వీరుగాక అనేక గ్రామాలనుండి గ్రామ ఆహారకమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు హాజరయ్యారు. జిల్లా రైతుసంఘం, జిల్లా వ్యవసాయకూలీ సంఘం, రాష్ట్రచేనేత పారిశ్రామికసంఘం, ఛాంబర్ ఆఫ్ కామర్సు మొదలైన సంస్థల్లో పనిచేస్తూన్న ముఖ్యులు గూడా ప్రతినిధుల్లో వున్నారు.

ఉపన్యాసాలు, సందేశాలు

పల్నాడు తాలూకా క్షామనివారణ సంఘ అధ్యక్షులుగావుండి, అక్కడి ప్రజలను కరువుకాటకాలనుండి కాపాడటానికి తీవ్ర కృషిచేస్తున్న ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ నాళం మట్టుపల్లిగారు అధ్యక్షత వహించారు. సమావేశాన్ని యేర్పాటు చేయటంలో ఉద్దేశాన్ని వివరిస్తూ ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ యస్.వి.యల్. నరసింహం (ఎడ్వొకేటు)గారు జిల్లాలో ప్రస్తుతం ప్రజలు నెదుర్కొంటున్న ప్రధానసమస్య ఆహారసమస్యఅనీ, దీనిని పరిష్కరించాలంటే ఎక్కడికక్కడ స్థానికంగా చేసే ప్రయత్నాలు చాలవనీ, వివిధప్రాంతాలవారు కలిసి జిల్లా వ్యాపితంగా కృషిచేయగల జిల్లా ఆహారసంఘం ఉంటేనే సాధ్యమౌతుందనీ, ఈఉద్దేశ్యంతోనే సమావేశాన్ని యేర్పాటుచేయటం జరిగిందని చెప్పారు. ఆహ్వాన సంఘాధ్యక్షులైన శ్రీ వి. యస్. కల్యాణిగారు ప్రతినిధుల నాహ్వానిస్తూ "గంగా మొదలయిన జీవనదులు ప్రవహిస్తూన్న బెంగాల్‌రాష్ట్రమే ఘోరమైన క్షామానికి గురైనదంటే, మనజిల్లా సురక్షితమనుకోవటం పొరపాటు. ఆహారసమస్య ఒక్క గ్రామానికో తాలూకాకో సంబంధించినదిగాక, ఆంధ్ర రాష్ట్రానికి - యావద్భారతదేశానికి సంబంధించిన సమస్య"అని హెచ్చరించారు.

విమ్మట అనారోగ్య కారణంవల్ల సభకు హాజరు కాజాలకపోయిన శ్రీయుత దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారి సందేశం చదువబడింది. రాయలసీమలో కరువు వచ్చిందనేసరికి డెబ్బదియేండ్ల ప్రాయాన్ని కట్టి, పట్టుకు బదినంతా వినియోగించి రాయలసీమ ప్రజల సహాయార్థం ధనంవసూలుచేసుకువచ్చిన దేశభక్తుని సందేశం ప్రతినిధులందరికీ ఉత్సాహాన్ని కలిగించింది. శ్రీ పోతుల బుచ్చప్ప నాయుడుగారు సభను ఆశీర్వదిస్తూ పంపిన సందేశంగూడా చదువబడింది.

కామ్రేడ్ మోటూరి హనుమంతరావు వివిధప్రాంతాల్లో పరిస్థితినీ ప్రజాసేవకుల కృషినీ సమీక్షచేస్తూ యిప్పటికి 6 పట్టణ కమిటీలు, 4 తాలూకాకమిటీలు, 48 గ్రామ కమిటీలూయేర్పడిపనిచేస్తున్నాయనిచెప్పారు. అదనపు పంటలు పండే తాలూకాలనుండి కొరతప్రాంతాలకు సప్లయిచేయటానికి రవాణా సౌకర్యాలవిషయం ఆలోచించటం, ఆయా ప్రాంతాలకు పోయిన ఆహారపదార్థాలు ఆ ప్రాంతంలో అందరికీ న్యాయంగా అందేట్లు పంపకవిధానాన్ని యేర్పరచటం, కంట్రోలు, రేషనింగు, కమాండీరింగులలోఉన్న లోటులను సవరించి ఆక్రమపంథాలో జయప్రదమయ్యేటట్లు చూడటం - యివి ఆహారకమిటీ ముందున్న బాధ్యతల్లో ముఖ్యమైనవని సూచించారు.

తాలూకా రిపోర్టులు

తదుపరి వివిధతాలూకాలనుండి వచ్చిన ప్రతినిధులు తమతమ తాలూకాలలోని పరిస్థితులనూ, స్థానికఆహారకమిటీలకృషిని గురించి రిపోర్టులిచ్చారు. గతసంవత్సరమే కరువు దేవత కాలుపెడితే, యేదోవిధంగా గడిచి గట్టెక్కిన పల్నాడుతాలూకాల్లో నేటిపరిస్థితులగురించి ఆ తాలూకా క్షామనివారణకమిటీ ప్రతినిధి శ్రీ కాసావజ్ఝల శేషయ్యగారు వర్ణిస్తుంటే, మనజిల్లాలోగూడా మరోబెంగాల్ను చూడబోతున్నామా అనిపించింది. "ప్రస్తుతం గ్రామాల్లో నూటికి 90 మంది అన్నంలేక అల్లాడుతూ తిరుగుతున్నారు. వర్తకులు రూపాయకు రెండుసేర్ల బియ్యం కూడా అమ్మారు. ఈపరిస్థితుల్లో జిల్లాఆహారకమిటీ ఏర్పడుతోందంటే, మాకరువుతీరవచ్చేవుంది." అంటూ విజ్ఞప్తి చేసేసరికల్లా అదనపు ప్రాంతాల ప్రతినిధులు అందుకున్నారు. తెనాలి తాలూకా ప్రతినిధి కామ్రేడ్ కంఠంనేని కోటేశ్వరరావు లేచి ఇలా అన్నారు: "మా తాలూకా రైతుసంఘం తరపున గ్రామాల్లో ప్రచారంచేసి కొరత ప్రాంతాలకు పంపించదానికి కృషిచేస్తున్నాం. యిటీవల పల్నాడు తాలూకాకు ధాన్యం కావాలనివస్తే, ప్రభుత్వం అప్పటికే 6000 బస్తాలవరకూ కమాండీరు చేసిపోయిన కంచెర్లపాలెంలో మరో రెండువందలబస్తాలు రైతులు ఉత్సాహంతో యిచ్చారు. తమ సోదర రైతులను కాపాడటానికి వీదరైతులెంతో ఉదారంతో ముందుకు వస్తున్నారు. కాని రైతులంతా తమ ధాన్యాన్ని మనస్ఫూర్తిగా కంట్రోలురేటుకే విడుదలచేసేట్లు ఉత్సాహపరచాలంటే రైతుకు కావలసిన నిత్యావసరాలనుగూడా న్యాయమైన ధరలకు అందించే యేర్పాట్లుచేయాలి. ఇనుప పనిముట్లూ, ఎరువులూ, విత్తనాలూ, ఉలవలూ, కిరోసిన్, కడ్డెలూ, వగైరా వస్తువులు గూడా కంట్రోలు రేటుకే అందేట్లు మిగతా ప్రజాసామాన్యమంతా ఆందోళనచేయాలి. షాహుకార్లిప్పటికీ ప్రోత్సహిస్తున్న దొంగమార్కెట్టును అరికట్టకపోతే రైతు గత సంవత్సరంలోలాగా ధర పెరుగుతుందనే ఆశలో పడతాడు. కాబట్టి ప్రభుత్వం యీ దొంగమార్కెట్టు నెదుర్కోవాలి. కరువుప్రాంతాల ప్రజలువచ్చి మా ప్రాంత రైతులకు విజ్ఞప్తిచేస్తే, మా పని మరింత సులభమౌతుంది. ఎక్కువ సహాయంవస్తుంది. ఇంతవరకూ ప్రచారంఫలితంగా రైతుసంఘం ద్వారా కొరతప్రాంతాలకు 2000బస్తాలవరకూ కంట్రోలుధరకు యివ్వటానికైరైతులు సిద్ధంగా వున్నారు. తెనాలి పట్టణంలో రేషనింగు అమలు పర్చేందుకు నిల్వచేసిన బియ్యంలో కొంతభాగం వెంటనే కొరతప్రాంతాలకు పంపితే, పట్టణానికికావలసినప్పుడు గ్రామాలనుండి తెప్పించవచ్చు." ఈ మాటలు పల్నాడు నిమకొండ ప్రతినిధుల్లో, సోదర ప్రజలు తమకు అండగావున్నారనే ధైర్యాన్ని కల్గించాయి.

ప్రతినిధుల సలహాలు

"తాలూకాలో వున్న బంజరు పూర్తిగా సాగుచేయటానికి స్థానికోద్యోగులు పెద్ద ఆటంకాలు తొలగించటానికి, అంగీకరిస్తే, తాలూకాలోవున్న మిగులుధాన్యం తోనేగాక అధికోత్పత్తితోగూడా కొరత ప్రాంతాల కరువును తీర్చటానికి వీలవుతుంద"ని రేపల్లె తాలూకా ప్రతినిధి కామ్రేడ్ పొన్నపల్లి లక్ష్మినారాయణచెప్పారు. సత్తెనపల్లి ఆహారకమిటీతరపున డాక్టర్ శ్రీనివాసాచారిగారు మాట్లాడుతూ పట్టణంలో కిరోసిన్ పంపకంలో ఆహారకమిటీ కృషిని వివరించారు. బియ్యం విషయంలో ప్రజలకు కలుగుతూన్న యిబ్బందులు తెలుపుతూ, ప్రభుత్వం వర్తకులతో చేతులు కలిపి ఆహారకమిటీ సలహాల నిర్లక్ష్యం చేస్తోందనీ, వర్తకులు ప్రజాసేవ చేయవచ్చిన వలంటీర్లపై లేనిదొంగలని అక్రమకేసులు పెడుతూంటే ఆమోదించి ఊరుకుంటోందనీ, ఈకారణాలతో ఆహారసమస్య అంతకంతకు తీవ్రమౌతోందనీ చెప్పారు. స్థానికాధికారులు, వర్తకులు, అక్రమాలను యెప్పటికప్పుడు పైఅధికార్లకు తెలియచేస్తూ ఆహారసమస్యా పరిష్కారానికి జిల్లాకమిటీ కృషిచేయాలన్నారు. నర్సారావుపేట తాలూకా తరపున కరణం నర్సింగరావుగారు మాట్లాడుతూ పట్టణాల్లోనూ, పల్లెల్లోనూ, తీవ్రపరిస్థితు లెదుర్కొంటూన్న సమయంలో ఆహారకమిటీ యేవిధంగా సహాకారులను అటలను అరికట్టగలిగిందీ తెలియచేశారు. తమ తాలూకాలోనే అదనంగా పండిన ప్రాంతాలనుండి కొరతప్రాంతాలకుమెట్టధాన్యాలనుసప్లయిచేసే ప్రయత్నాలు చేస్తున్నామనీ, ఇలా స్వయం సహాయం చేసుకునే తమకు మాగాణి ప్రాంతాలనుండి బియ్యం పంపించగలిగితే తాలూకా ప్రజలను కాపాడుకో (మిగతా 6 పేజీలో)

Roja Muthiah Research Library, 3rd Cross Road, C P T Campus, Taramani, Chennai - 600 113, India.

ప్రజాశక్తి

బుధవారం 5-7-44

పేపరు కంట్రోలు ఆర్డరు

ఇండియా ప్రభుత్వం డిఫెన్సు చట్టం క్రింద కొత్త పేపరు కంట్రోలు ఆర్డరు జారీచేసింది. ఈ ఉత్తరువువల్ల వార్తాపత్రికలకు, పుస్తకప్రచురణకు తీవ్రమైన దెబ్బతగులుతుంది. ఇదివరకు వాడుతున్న కాగితంలో నూటికి 30 వంతులమించి ఖర్చుచేయరాదని యీ ఉత్తరవు నిషేధించుతూంది. ఇదివరకే మ్యాన్‌ప్రింటు కోటాలున్న పత్రికలకు యిది వర్తించదు. ప్రభుత్వం మ్యాన్‌ప్రింటు కోటాలు ఇవ్వకపోవుటచే ఇతరకాగితం వాడుతున్న "ప్రజాశక్తి" వంటి పత్రికలకు కొత్త ఆర్డరు తీరని నష్టం కలుగజేస్తుంది.

ప్రభుత్వం అనాలోచితంగా జారీచేసిన యీ కఠిన ఉత్తరవు ప్రింటింగ్ పరిశ్రమకే దెబ్బకొట్టేదిగావుంది. ఆంధ్రదేశంలో యిదివరకే పుస్తక ప్రచురణ చాల స్వల్పం. అలాంటపుడు నూటికి 70 వంతుల కాగితం ఖర్చు తగ్గించితే, తెలుగులో పుస్తకాల ప్రకటన ఎంత అధ్వాన్నమవుతుందో వేరుగా చెప్పనక్కరలేదు.

1942 తరువాత స్థాపించిన అనేక దేశభాషాపత్రికలకు ప్రభుత్వం మ్యాన్ ప్రింట్ కోటాలు యివ్వలేదు. ఇది అన్యాయం. అవి దేశీయమిల్లులు తయారుచేసే కాగితాన్ని హెచ్చుఖరీదుకు కొని ఎల్లాగో కాలం పుచ్చవలసివస్తూంది. పైగా ఇపుడు ప్రభుత్వం నూటికి 70 చొప్పున కాగితం వాడకం తగ్గించమని వాటికి ఉత్తరువు వేస్తూంది. అనగా మ్యాన్‌ప్రింటు కోటాలేని పత్రికలు మూడోవంతు పేజీలు మాత్రమే అచ్చువేయవలె నన్నమాట. ఆచరణలో యీ ఆర్డరు అలాంటి పత్రికల ప్రచురణనే అసాధ్యమయ్యేలా చేస్తూంది. ఇది ఎంత అక్రమమో చూడండి!

ఇలాగే పుస్తక ప్రచురణ, ప్రెస్సులువాడే కాగితం కూడ నూటికి 70 వంతులు తగ్గించుకో వలసివస్తుంది. అంటే, వాస్తవంలో పుస్తకాలప్రకటన మూడోవంతుకు పైగా పడిపోతుంది. అచ్చుయంత్రాలు అనేకం మూసివేయవలసి వస్తుంది. అచ్చుపనివారు నిరుద్యోగులవుతారు. ఈ విధంగా ప్రజల విద్యా - విజ్ఞాన ప్రచారానికే యీ ప్రభుత్వ ఉత్తరవు దెబ్బకొడుతూంది. అచ్చుపరిశ్రమనే కుంటుపరుస్తూంది. అచ్చుకార్మికుల జీవనోపాధిని తొలగించివేస్తూంది.

అందుచే పత్రికాధిపతులు, ప్రెస్సుయజమానులు, పుస్తక ప్రచురణ కర్తలు, అచ్చుకార్మికులు, వేయేల అచ్చు పరిశ్రమతో సంబంధమున్న ప్రజలందరూ ఈ ప్రభుత్వ ఆర్డరును మార్పించటానికి కృషి చేయాలి. ప్రజోపయోగానికి హెచ్చుకాగితాన్ని ఇవ్వాలని డిమాండు చేయాలి. ప్రజాసేవచేస్తున్న పత్రికల, పుస్తకాల ప్రచురణకు భంగంకలిగించరాదని కోరాలి. విదేశాలనుండి కాగితం దిగుమతిని ఎక్కువచేయాలి. స్వదేశీమిల్లులకు బొగ్గు అందజేసి ఉత్పత్తిని యెక్కువ చేయించాలి. రాజమండ్రిలో సమావేశమవుతున్న ఆంధ్ర పత్రికా సంపాదకుల సమావేశం యీ సమస్యపై తగిన సలహా యిస్తుందని ఆశించుతాము.

★ మన రాజకీయాలు

గాంధీజీ ప్రసంగం

ప్రతిష్టంభన పోగొట్టడానికి తోడ్పడుతుంది

— కంభంపాటి సత్యనారాయణ

మనదేశంలో ఆహారపదార్థాలకొరతను తొలగించడానికి ప్రభుత్వంచే నియమింపబడిన ఫుడ్‌గ్రెయిన్స్ పాలసీ కమిటీవారు కొన్ని సిఫార్సులు చేశారు. అందులో ఒకటి, వెన్వెంటనే మొదటిసంవత్సరంలో 15 లక్షల టన్నుల ఆహారధాన్యాలను విదేశాలనుండి దిగుమతిచేయడం; రెండో సంవత్సరంనుండి ఏటేటా 10 లక్షల టన్నుల చొప్పున దిగుమతిచేయడం.

ఈ సిఫార్సును ఇండియా ప్రభుత్వం అంగీకరించింది. మొదటిసంవత్సరంలో పదినెలలు గడిచిపోయాయి కాని, యింతవరకు దిగుమతి జరగినది 4లక్షలటన్నులుమాత్రమే. మరో 11 లక్షల టన్నులు ఒకటి రెండునెలలలో దిగుమతి కావలసియుంది.

దీనికితోడు, ఈయేడు యు. పి., మధ్యపరగణాలలో గోధుమపంట దెబ్బతిని ప్రభుత్వ అంచనాలకంటె బాగా తగ్గిపోయింది. ఇకబియ్యం విషయం చెప్పాలంటే, మనరాజధానిలో ఏటేట 8 లక్షలటన్నులు తరుగు కనబడుతోంది. బెంగాల్‌లో వగటు పంటకంటె 20 లక్షలటన్నులు అధికంగా పండినమాట వాస్తవమే. కాని, గతసంవత్సరపు అనుభవాన్నిబట్టి వర్తకులు కొద్ది - గొప్పో నిలవ చేసుకోవాలని చూస్తారు. బెంగాల్ ప్రభుత్వం తగినంతగా స్టాకులుకొని నిలవచేసుకోవడం లేదు. నిలవవ్యాపారస్థులపై ఆధారపడ్డం వల్ల వారు స్వలాభాపేక్షతో సరుకును దొంగమార్కెట్లకు చేరుస్తున్నారు.

ఈ పరిస్థితులలో ఇండియా ప్రభుత్వం ఒకటి రెండు నెల్లలో విదేశాలనుండి విరివిగా సరుకును దిగుమతి చేయవలసియుంది. అలాచేయకపోతే, ఆహారసంక్షోభం తిరిగి విషమరూపం దాల్చవచ్చునని న్యూఢిల్లీ "హిందూ" పత్రిక విలేఖరి వ్రాస్తున్నారు.

సెప్టెంబరు నెలాఖరులోగా మరో 4 లక్షలటన్నులు దిగుమతి చేయబడ్డానికి ఏర్పాట్లుజరిగినట్లు ఇండియాప్రభుత్వ ప్రకటన తెల్పుతోంది. కాని, మొదటినిర్ణయం ప్రకారం మరొక 7 లక్షలటన్నులు దిగుమతి చేయబడవలసియుంది.

కొద్దిరోజులలో ఇండియాప్రభుత్వ ప్రతినిధి బ్రిటనుకు ప్రయాణంకట్టి దిగుమతుల విషయమై సంప్రదింపులు జరుపుతాడనికూడా "హిందూ" విలేఖరి తెలియజేస్తున్నాడు.

పార్లమెంటుకు హెచ్చరిక

ఈ విషమపరిస్థితిని గూర్చి 27 గురు భారతీయప్రముఖులు బ్రిటిష్‌పార్లమెంటుకు, ప్రజలకు హెచ్చరికచేస్తూ ఒక సంయుక్తప్రకటన చేస్తున్నారు. వారిలో బిర్లా - కస్తూరిభాయి లాల్భాయివంటి పారిశ్రామిక నిపుణులు, సప్రూ - జయకర్‌లవంటి మితవాదనాయకులు, భులాభాయి దేశాయి - బి. పి. రాయ్‌వంటి కాంగ్రెసువాదులు, ఎన్. ఎం. జోషీ వంటి కార్మికనాయకులు, ఉన్నారు. త్వరలోనే భారతదేశం మిత్రరాజ్యసేనల యుద్ధవ్యూహానికి కీలకస్థానంగా ఉండవలసినపరిస్థితిలో ఆహారసమస్య విషమిస్తే ఎంత ప్రమాదకరమో వీరు స్పష్టంగా తెలియజేశారు. ఇండియాకు విరివిగా ఆహారధాన్యాలు దిగుమతిఅయేటట్లు చూడవలసిందని విజ్ఞప్తి చేశారు.

మహాత్ముని ప్రసంగం

ఆహారసమస్యయొక్క పూర్తిపరిష్కారం, దేశరక్షణ సమస్య జాతీయప్రభుత్వస్థాపనపై ఆధారపడియుంటుందనే యదార్థాన్నిగుర్తించి మహాత్ముడు వైస్రాయితో సంప్రతించుటకు, లేదా, వర్కింగ్‌కమిటీ సభ్యులతో సంభాషణలు జరపడానికి, అవకాశ మీయవలసిందని కోరాడు. కాని, వైస్రాయి నిరాకరించాడు. మహారాష్ట్ర కాంగ్రెసువాదుల సమావేశంలో గాంధీజీ యీ విషయంపైప్రసంగిస్తూ, సత్యాగ్రహి ఎన్నడూ నిరాశచెందడని ఉద్రేకపూరితంగా ఉపన్యసించాడు. ప్రతిష్టంభనను అంతంచేయడానికి తాను చేయగలిగినదంతా చేస్తానని సూచించాడు. అంతేకాదు, అగస్టు తీర్మానాన్ని ఉపసంహరించుకోవడమా? మానడమా? అనే అప్రస్తుత సమస్యపై ప్రజల మనస్సు కేంద్రీకరింపబడకుండా ఒక్కటే మార్గం అవలంబించాడు:

"అగస్టుతీర్మానపు ఆదేశం ప్రకారం సత్యాగ్రహోద్యమ నిర్వహణ కర్తగా నేను మిస్టరును కలుసుకోవడం లేదు. సత్యాగ్రహోద్యమ నియమాల ప్రకారం, నేను జైలైనంతనే ఉద్యమ నిర్వాహకకర్త హోదాను కోల్పోయాను."

అని పైసమావేశంలో గాంధీజీ స్పష్టంచేశాడు.

ఈ ప్రకటన నేటి ప్రతిష్టంభనకు అంతం చేయుటకెంతైనా తోడ్పడుతుంది. గాంధీజీ తన లేఖలో "క్విట్ ఇండియా" తీర్మానాన్ని పునరుద్ఘాటించి సంఘంతనతో సంప్రదింపులు అసంభవమని వేవెల్ తెలియజేసియున్నాడు. అసాధనకు ఇప్పుడు అవకాశం లేదు. తిరిగి సత్యాగ్రహం నడిపి యుద్ధకృషికి భంగం కలిగించబోతున్నాడని వైస్రాయి ఇక చెప్పలేడు. ఇంతేకాదు, అగస్టు తీర్మానంయొక్క భవిష్యత్తునుగురించి సుప్రసిద్ధ భారత న్యాయశాస్త్ర వేత్తలు యివ్వబోయే అభిప్రాయం కొరకు తా నెదురుచూస్తున్నానని తెలియజేశాడు. ఆ తీర్మానం ప్యాసైన తరువాత దేశంలో ఏర్పడ్డపరిస్థితుల్నిబట్టి, అది రద్దయినట్లే భావించవలసియుంటుందని న్యాయశాస్త్ర ప్రముఖుల వాదన. అంటే, అగస్టు తీర్మానాన్ని ఉపసంహరించు కోవడమా? మానడమా? అనేసమస్య ఉండదన్నమాట. బూజుపట్టిపోయిన యీ పాతవాదనను వైస్రాయి తిరిగి తీసుకురానడాని కవకాశం ఉండదు.

కాని, మహాత్ముడు కేవలం వైస్రాయిపై ఆధారపడ్డం మాని, జిన్నాతో వెంటనే సంప్రదింపులు ప్రారంభించవలసియుంది. నిరంకుశాధికారుల మొండిదోరణికి స్వస్తిచెప్పాలంటే, యిదే సరియైన మార్గం.

ఐక్యతకై ముస్లింలీగర్ల ఆతృత

కాంగ్రెసు - లీగ్‌ల మధ్య ఒడంబడిక జరిగి, ప్రధానమైన యీ రెండు జాతీయ పక్షాల మధ్య ఐక్యత సమకూరాలని ముస్లింలీగ్ నాయకులలో కూడా ఆతృత హెచ్చుతోంది. ఉదాహరణకు, మౌలానా జఫర్ ఆలీఖాన్, ఎం. ఎల్. ఏ. యిలా ప్రకటిస్తున్నాడు:

"హిందువులు - ముస్లింలు కలిసి సంప్రదింపులు జరుపుకొని, ఒక ఒడంబడికకు వచ్చినప్పుడే భారతదేశ సమస్యను పరిష్కరించ గలుగుతాం. అప్పుడే భారతదేశానికి విదేశీపరిపాలననుండి విముక్తి కలుగుతుంది. ఈ కార్యభారాన్ని మోయగలిగినవారు గాంధిజీ - జిన్నా తప్ప, మరొకరు కారు. వీరే భారతీయులందరికి ప్రాతినిధ్యం వహించ గలిగేవారు. జిన్నా విషయం చెప్పాలంటే, ఆయన నాయకత్వంలో అత్యధిక సంఖ్యాకులైన ముస్లిం ప్రజలకు పూర్తివిశ్వాసముంది. మహాత్మునితో రాజీచేసుకోవడానికి జిన్నాకు పూర్తి అధికారం ఈయబడింది.

"జిన్నా గాంధీజీని కలుసుకొనుట కిష్టపడడని కొందరి అభిప్రాయం. ఇది పొరపాటు. మహాత్ముడు ముస్లింప్రజల స్వయంనిర్ణయ హక్కును గుర్తించుతాడనే ధీమా కలిగినారు. తప్పకుండా జిన్నా సంప్రదింపుల కవకాశం యిస్తాడు. సంప్రదింపులకు యీ హక్కు పునాది. గాంధిజీ మన దేశస్వాతంత్ర్యాన్నికోరే నిష్కళంక దేశభక్తుడు. ఆయన ముస్లిం ప్రజల కోర్కెను అంగీకరించడంలో ఎట్టి ఆటంకం ఉండకూడదు."

యు. పి. ముస్లింలీగ్ నాయకుడు లారీ, ఎం. ఎల్. ఏ. కూడా యిలా వ్రాస్తున్నాడు: "మహాత్మా గాంధి వేవెల్ ప్రభువుతో సంభాషణలు జరిపే ప్రయత్నం మాని, ముస్లింలీగ్‌తో ఏకాభిప్రాయానికి రావడమవసరం. ఉభయపార్టీల గమ్యస్థానం అయిన సంపూర్ణ స్వాతంత్ర్య హక్కు, స్వయంనిర్ణయ మాత్రం, అంగీకరింపబడినప్పుడే అది జరుగుతుంది. తక్షణమే గాంధి-జిన్నాలు పరిష్కారమార్గం చూపుతారని లక్షలాది ప్రజలు నిరీక్షిస్తున్నారు. వారిని ఆశాభంగంలో ముంచవద్దని విజ్ఞప్తిచేస్తున్నాము."

మౌలానా హజరత్ మొహానీకూడా లీగ్ - కాంగ్రెసు ఐక్యతను కోరుతూ ప్రకటనగావించాడు.

కాబట్టి, మహాత్ముడు యీ సదవకాశాన్ని జారవిడువక, తోడి జాతీయ సంస్థ అయిన ముస్లింలీగ్‌తో సంప్రతింపులు ప్రారంభించడం, 40 కోట్ల మంది భారతీయుల వాంఛ యీడేర్పడమన్నమాట. (మిగతా 7 వ పేజీలో).

విజ్ఞాన చంద్రికలు వెదజల్లిన లక్ష్మణరావు

ఉభయ భాషాప్రవీణ
శ్రీ కానూరి వీరభద్రేశ్వరరావు

కొమర్రాజా వెంకట లక్ష్మణరావుగారు

కొమర్రాజు వెంకట లక్ష్మణరావుగారు కృష్ణాజిల్లా నందిగామ తాలూకా పెనుగంచిప్రోలు గ్రామమున 1877 సం॥ రంలో జన్మించినారు. లక్ష్మణరావుగారి మూడవ యేటనే వీరి తండ్రి వెంకటప్పయ్యగారు చనిపోవుటవలన, వీరినన్న అన్నగారైన శంకరరావుగారి పోషణక్రింద భువనగిరిలో చిన్నతనము గడిపిరి. భువనగిరి వీధిబడిలో కొయ్య పలకమీద నాముగ్గులతో తెలుగు అక్షరములను నేర్చుకొనిరి. వీరి తల్లిగారైన గంగమ్మగారును, అన్నగారైన శంకరరావును విద్యాగురువులై క్రమశిక్షణ యిచ్చి, వారి అభివృద్ధికి కారకులైరి

లక్ష్మణరావుగారి మేనమామయగు భండారు మాధవరావుగారు నాగపూరులో పి. డబ్ల్యు. శాఖలో సబ్‌డివిజనల్ ఆఫీసరు ఉద్యోగము చేయుచుండిరి. వీరి భార్య చనిపోగా లక్ష్మణరావు అక్కగారగు అచ్చమాంబగారిని వివాహమాడిరి. అందువల్ల లక్ష్మణరావుగారు చిన్నతనము నుండియు మహారాష్ట్ర దేశములో నివసించుటయును అచ్చటనే ఉండి ఎం. ఏ. డిగ్రీ వరకు చదువుటయును తటస్థించినది. చిన్నతరగతులలో వీరికి మహారాష్ట్రభాష మాతృభాషయై యుండెను. కావుననే వీరికి మహారాష్ట్రి హిందీ సంస్కృత భాషలలో అనమాన పాండిత్యము కలుగుటయేగాక, మహారాష్ట్రుల ఆచారవ్యవహారములును జీవిత సాంప్రదాయములును బాగుగా అలవడినవి. మహారాష్ట్రుల పట్టుదలయును, కార్యదీక్షయు, వీరావేశమును, అకుంఠిత దేశభక్తియును వీరి జీవితమునందేగాక రచనలయందును ప్రతిబింబితము లైనవి.

లక్ష్మణరావుగారు వ్రాసిన నాటకములు (సాంఘిక ప్రహసనములు) భావగీతములును, చారిత్రక వ్యాసములును మహారాష్ట్ర పండితుల మన్ననలను పొందినవి. వీరు కొంతకాలము మహారాష్ట్రభాషలో 'సమాచార్' 'వివిధజ్ఞానవిస్తార్' మొదలగు పత్రికలకు సంపాదకత్వము వహించుటయేగాక 'కేసరి, మహారాష్ట్ర' మొదలగు పత్రికలకు గూడ అమూల్యములైన వ్యాసములను వ్రాయుచుండెడివారు.

లక్ష్మణరావుగారు మెట్రిక్యులేషన్ చదువుచుండగా చమత్కారమైన ఒక ప్రహసనమును వ్రాసి పత్రికలో ప్రకటించిరి. మేనమామగారి కుటుంబమునకు పరిచయుడైన ఒక ముసలి డాక్టరు చిన్న పిల్లను పెండ్లియాడిన విషయము ఇందలి ఇతివృత్తము. వృద్ధవివాహమును ఖండించుచు ముసలి పెళ్లికొడుకును ఎగతాళి చేయుచు మనోహరముగను, హాస్యయుతముగను లక్ష్మణరావుగారు వ్రాసిన 'ప్రహసనము' చదువరులలో సంచలనము పుట్టించినది.

లక్ష్మణరావుగారు "యఫ్. ఏ." క్లాసులో చదువుచుండగా, భార్యా వియోగమునుగూర్చి భావగీతమును ఒక పత్రికలో ప్రచురించెను. అందలి పద్యముల సొంపును, సరళత్వమును భావగాంభీర్యమును చూచి చదువరులు ఆశ్చర్యపడిరి. లక్ష్మణరావుగారి స్నేహితులు నిజమని నమ్మి అంతచిన్నతనములో భార్యావియోగము కలిగినందుకు ఆయనను ఓదార్చుటకు వచ్చిరి. ఆయనను ఎరిగినవారు సానుభూతిని తెలుపుచు ఉత్తరములు వ్రాసిరి. భార్యపోయిన దుఃఖమును అంత భావోద్రేకముతో వర్ణించి చదువరుల మనస్సులను కరిగించునట్లు రచించిన వీరి భావనాశక్తి అపూర్వము. లక్ష్మణరావుగారికి అప్పటికి యింకను వివాహముకాలేదు. తరువాత వీరు అప్పుడప్పుడు స్నేహితులతోను బంధువులతోను ఈవిషయము ముచ్చటించుచు ఆపద్యములు జ్ఞప్తికి తెచ్చుకొని హాయిగ నవ్వుచుండెడివారు.

లక్ష్మణరావుగారు నాగపూరులోని మారిసు కాలేజిలో యఫ్. ఏ. బి. ఏ. పరీక్షలు చదివిరి. 1900 సంవత్సరంలో వేదాంతశాస్త్రములోను సంస్కృతములోను ఆనర్సుతో బి. ఏ. పరీక్షయందు కృతార్థులైరి. వీరినిగురించి కాలేజి ప్రిన్సిపాలు యిట్లువ్రాసిరి "లక్ష్మణరావు చాలా మేధావంతుడు. ఇతని భాషా పాండిత్యమును సాహిత్య విజ్ఞానమును అసాధారణమైనవి. మహారాష్ట్ర పత్రికలలో యితని గద్యపద్య రచనలు చాలా ప్రసిద్ధికెక్కినవి. ఇతని సద్వర్తనమును,వినయసంపదయు ఎన్నతగినవి."

లక్ష్మణరావుగారు ప్రయివేటుగా చదివి 1901 లో ఎం. ఏ. పరీక్షలో కృతార్థులై కలకత్తా విశ్వవిద్యాలయమునుండి పట్టమును పొందినారు.

ఇట్లు బాల్యమంతయు మహారాష్ట్రదేశమునందు గడుపుచు సంస్కృత మహారాష్ట్రములలో పాండిత్యముసంపాదించినను ఆంధ్రభాషతోగాని ఆంధ్రదేశ వ్యవహారములతోగాని సంపర్కమేమియు లేకపోయినను మాతృభాషను మర్చిపోలేదు. ఇంటివద్ద తీరికవేళలలో లక్ష్మణరావుగారును వీరి సోదరియగు అచ్చమాంబగారును కలిసి తెలుగుపుస్తకములను వార్తాపత్రికలను తెప్పించి, పట్టుదలతో చదువుచుండిరి.

భండారు అచ్చమాంబగారికి పుత్రవియోగము కలుగగా, లక్ష్మణరావుగారు అక్కగారిని ఓదార్చి దుఃఖోపశమనము నిమిత్తము ఆమెయును తానును కలిసి చరిత్ర గ్రంథములను అనేకములను పరిశోధించిరి. "అబలా సచ్చరిత్ర రత్నమాల" అను గ్రంథమును వ్రాయుటలో లక్ష్మణరావుగారు తోడ్పడుటయే గాక అనేక భాషలలోనికి వందలకొలది ఉత్తమ గ్రంథములను సేకరించి వారి అక్కగారిని విదుషీమణిగా జేయుటకు కారకులైరి.

1902 లో ఆంధ్రదేశమునకువచ్చి లక్ష్మణరావుగారు మునగాల ఎస్టేటు దివానుగా ఉద్యోగమును స్వీకరించిరి. దానినిమిత్తం మద్రాసు వెళ్ళి చింతాద్రిపేటలో నివసించుచు 1906 లో "విజ్ఞాన చంద్రికా గ్రంథమాలను" స్థాపించిరి. రావిచెట్టు రంగారావు, వేమూరి విశ్వనాథ శర్మ, అయ్యదేవర కాళేశ్వరరావుగార్లు అందు ప్రథమ సభ్యులు. అదివరకు ఆంధ్రభాషలో గ్రంథమాలలులేవు. మహారాష్ట్రిభాషలో అట్టివి మిక్కిలి చక్కగ నిర్వహింపబడుటచూచి, అట్టివి ఆంధ్రదేశములో స్థాపించవలెనని వీరు సంకల్పించిరి. దేశాభివృద్ధికి ఆవశ్యకములైన గ్రంథములను ప్రకటించి భాషాభివృద్ధి చేయుటయే విజ్ఞాన చంద్రికా గ్రంథమాలయొక్క ఉద్దేశము. గ్రంథమాలలో దేశ చరిత్రలు, పదార్థవిజ్ఞాన, రసాయన, జీవ, వృక్ష శాస్త్రములు, మహా పురుషుల జీవితములు, చారిత్రాత్మక నవలలు ప్రకటించిరి.

ఈ గ్రంథమాలలో ముట్టమొదటి గ్రంథము గాడిచర్ల హరిసర్వోత్తమ రావు యం. ఎ. గారిచే రచింపబడిన 'అబ్రహాం లింకన్' అను విఖ్యాత పురుషుని జీవిత చరిత్రము. రెండవది లక్ష్మణరావుగారు రచించిన 'హిందూ మహాయుగము' అను చరిత్ర గ్రంథము. మన పూర్వుల అప్రతిమాన శౌర్యమును, అకళంక దేశభక్తియు, బుద్ధి వైభవమును, వేయేల ప్రాచీన హిందువుల యొక్క ఔన్నత్యమును యీ గ్రంథములో బహుచక్కగా వర్ణింపబడినది. బుద్ధుడు, చంద్రగుప్తుడు, అశోకుడు, శ్రీహర్షుడు, విక్రమాదిత్యుడు, మొదలగు మహాపురుషుల చరిత్రములు మనోరంజకముగా రచింపబడినవి.

లక్ష్మణరావుగారి మరియొక ఉత్తేజకరమైన గ్రంథము మహమ్మదీయ యుగము. దీనిలో ముసల్మానుల పూర్వవృత్తాంతములను మొగలాయీ చక్రవర్తుల రాజ్యపరిపాలనా విధానమును రాజపుత్రుల శౌర్యాగ్నియు, విజయనగర రాజుల అఖండ వైభవమును గొప్పగ వర్ణించియున్నారు. వీరువ్రాసిన 'శివాజీ చరిత్ర' ను మించిన జీవితచరిత్ర యింతవరకును రచింపబడలేదని చెప్పుట అతిశయోక్తిగాదు. మహారాష్ట్రులనుద్ధరించిన మహావీర పురుషుడైన శివాజీయొక్క దేశభక్తి, సద్గుణసంపత్తి బహుచక్కగా వర్ణింపబడినవి.

వీరు ఇంగ్లీషులో స్మైల్సు విరచితమైన 'సద్వర్తనము' అను నీతిగ్రంథమును సోదాహరణముగా కొంతభాగము తెనిగించిరి. లక్ష్మణరావుగారు స్వయంగా గ్రంథములు రచించుటయేగాక యితర గ్రంథకర్తలను గ్రంథములు వ్రాయుటలో ప్రోత్సాహమొసగి అనేకవిధముల సాయముచేసిరి. ఆవిధముగా వెలువడిన గ్రంథములు పదార్థవిజ్ఞానశాస్త్రము, విమలాదేవి, ఢిల్లీదర్బారు, చంద్రగుప్త చక్రవర్తి, రాణీసంయుక్త మొదలైనవి ముఖ్యములు. చిలుకూరి వీరభద్రరావుగారిని ఆంధ్రుల చరిత్ర వ్రాయునిమిత్తం సాధన సామగ్రిని సేకరించుటకు కొన్ని సంవత్సరములు చెన్నపట్టణములో ఉంచి, ఖర్చులను భరించిరి. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారిచేత అర్థశాస్త్రమును రచింపచేసిరి. చరిత్రాత్మక నవలలు ఆంధ్రభాషలో యెక్కువలేకుండుట చూచి, అట్టివి వ్రాయించవలెనని ప్రథమ బహుమతిగా 500 రూపాయిలు యిచ్చునట్లు యేర్పాటు చేసిరి. అట్టి బహుమతి పొందిన నవలలలో దుగ్గిరాల రాఘవచంద్రయ్యగారి విజయనగర సామ్రాజ్యం మొదటిది.

విజ్ఞాన చంద్రికా గ్రంథమాలవారు గ్రంథపఠనం వృద్ధిచేయుటకు, విజ్ఞానచంద్రికా పరిషత్తును స్థాపించి, ఆంధ్రదేశమునందు అనేక కేంద్రములలో, పరీక్షలను ఏటేట జరుపుచుండిరి. ప్రథములుగా ఉత్తీర్ణులైన [illegible]షులకు బంగారు పతకములను, సర్టిఫి[illegible] యిచ్చుచుండిరి. అట్టి బహుమతి [illegible] వారిలో కవితిలక కాంచనపల్లి కనకాం[illegible] పెండ్యాల వెంకట సుబ్రహ్మణ్య[illegible] అదుర్తి భాస్కరమ్మగార్లను [illegible] వచ్చును. ఈ పరీక్షలవలన [illegible] స్త్రీలలో విద్యావ్యాప్తి కల్గినది.

లక్ష్మణరావుగారు పత్రికలకు [illegible] వ్యాసములను వ్రాయుచుండిరి. [illegible] లలితమై యెల్లరకును తేటతెల్లము[illegible] యొప్పుచుండును. ఎంత కఠినవిష[illegible] గాని వ్రాయవలసివచ్చినప్పుడు 'చదు[illegible] వారికి సహితమూ అర్థమగునట్లు [illegible] లేదా అని చూచెడివారు.

ఇంగ్లీషుభాషలోగల బ్రిటిష్ ఎన్‌సైక్లోపీడియా వంటి ఆంధ్రవిజ్ఞానసర్వస్వమును రచింపవలెనని లక్ష్మణరావుగారు పూనుకొనిరి. ఆంధ్రభాషలో అట్టిసంపుటములు ప్రకటింపగలవాను ధైర్యమును కార్యదీక్షయు వీరికుండెను. ఏ విషయమును గూర్చి వ్రాయవలసివచ్చినను వాటికి సంబంధించిన గ్రంథములన్నిటిని సంపూర్ణముగాచదివి తీర్మానించుకొని సులభశైలిలో వ్రాయుచుండెడివారు. ఇతరులు వ్రాసిన వ్యాసములు క్లిష్టముగ నున్నయెడల వాటిని తిరుగవ్రాసి వారిపేరుతోనే ప్రకటించు ఔదార్యగుణము కలిగియుండిరి. వీరు రచించిన అద్వైతము, అచ్చతెనుగు, అనుమానము, అక్షరతత్వము, అలంకారములు, అభినయము, అభిజ్ఞానశాకుంతలము, అ[illegible]ములు మొదలగువ్యాసములు సుప్రసిద్ధములు.

ఆంధ్ర అను శబ్దమునుగూర్చి ప్రత్యేక సంపుటమును తయారుచేయుటకై నిరంతరము పరిశోధనముచేయుచుండగా హృదయదౌర్బల్యమేర్పడి స్వర్గస్థులైరి. లక్ష్మణరావుగారి అనంతరము విజ్ఞానసర్వస్వము విశ్వదాత చేతిలోపడినను 'ఆంధ్రసంపుటమై'నను వెలువడలేదు. అలాగే లక్ష్మణరావుగారు రచింపదలచిన 'మహారాష్ట్ర మహాయుగము' కూడ యింతవరకు ఎవరును పూర్తిచేయలేదు.

ఆంధ్రభాషను సర్వతోముఖముగా వృద్ధిచేయవలెనని శక్తికొలది

(మిగతా 7వ పేజీలో)

జులై 13 వ తేదీ

లక్ష్మణరాయ వర్ధంతి జరుపండి!

కరువు కాటకాలకు గురియైన బెంగాలుకు సహాయం చేయండి

బిధన్ చంద్ర రాయ్ విజ్ఞప్తి

"1944 లో యిక కరువురాకుండా అన్ని చేయుటలో జయించ నిశ్చయిందాం. జయించి తీరుతాం" అంటూ బెంగాల్ గవర్నర్ ఏప్రిల్ ఒకటవ తేదీన ఉపన్యసించారు. ఏప్రిల్ 12 వ 'డాన్' పత్రికా విలేఖరితో మాటాడుతూ బెంగాల్ ప్రధాని నజిముద్దీన్ "గతసంవత్సరం ఏర్పడిన విషాద పరిస్థితు లీ సంవత్సరం ఏర్పడవని నాకు గట్టిగా నమ్మకం వుంది" అని అన్నారు. ఆహారమంత్రి సుహ్రావర్ది, ఏప్రిల్ 20 వ "మళ్ళా రెండవ కరువు ఎందుకు రావాలో నా కర్థం కావడంలేదు" అన్నారు. మే 3 వ తేదీన బెంగాల్ ప్రభుత్వం 1944 లో కరువు రానేరాదని ఒక ప్రకటన చేసింది. మే 31 వ తేదీన, అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, రివెన్యూమంత్రి తారక్‌నాథ్ ముఖర్జీ "బెంగాల్‌లో ఇపుడు కరువు పరిస్థితులులేనేలేవు" అన్నారు.

ఇంతేగాక, "రెండవ బెంగాల్ కరువు" అనే మాటలుపయోగించరాదంటూ, రాష్ట్ర కమ్యూనిష్టు కమిటీ కార్యదర్శి భవానీసేన్‌కు, రాష్ట్ర విద్యార్థిసంఘ కార్యదర్శి అనంతభట్టాచార్యకు, హెచ్చరికలు వచ్చాయి.

కాని ఈ ప్రకటనలు, విషాదాల విశాన్ని కప్పివుచ్చలేవు. బియ్యం దొరక్కపోవడం, బియ్యపు ధరలు పెరిగిపోవడం, చూస్తే కరువు పరిస్థితులు తెలియగలవు.

చిటగాంగ్ ఎం. యల్. ఏ. ఖన్ బహద్దర్ పోతిబారి అహమ్మద్ చౌదరి, అసెంబ్లీలో మాటాడుతూ, కొన్ని చోట్ల బియ్యం మణుగు 60 రూపాయలమ్ముతోంది అన్నారు. చిటగాంగ్ జిల్లాలో మణుగు 28, 32, 35-చివరకు 40 రూపాయలదాకా వివిధప్రాంతాల్లో ధరవుంది. 60 రూపాలమ్ముతుంటూనా వుంది. చిటగాంగ్ దుర్భర పరిస్థితులను గురించి సేన్‌గుప్తా నతి బెంగాల్ అసెంబ్లీలో అర్జంట్ మోషను తీర్మానం తీసుకురాబోతే, అనుమతి ఈయలేదు.

నౌఖాలి జిల్లాలో, ఏప్రిల్‌లో మణుగు 20 రూపాయలమ్మిన బియ్యం. మే నెలాఖరకు 30 రూపాయలదాకా హెచ్చింది. డాక్టర్ బి.సి. రాయ్‌గారి 'బెంగాల్ వైద్యసహాయసమీకరణ సంఘ' కార్యదర్శియూ, కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. యునైన రాజకుమార చక్రవర్తి నౌఖాలి జిల్లాలో పరిస్థితులను స్వయంగా చూశారు. "గత సంవత్సరపు భయంకర దృశ్యాలు తిరిగ తలయెత్తనున్నాయి," అని అన్నారు.

ఢక్కాలో 22 రూపాయలు మొదలు 35 రూపాయలవరకు మణుగు బియ్యం అమ్ముతోంది. ఇవన్నీ పత్రికలో ప్రకటించబడిన వార్తలవల్ల తెలిసేలెక్కలే.

బియ్యం దొంగమార్కెట్టుకు చేరిపవని తంగా 100 కి 40 మంది 65 మంది వరకు తిండిలేక మలమలమాడుతున్నారని సామ నివారణకై కృషిచేసేవర్కర్లు తెలిపిన రిపోర్టులు తెలియజేస్తున్నాయి.

ప్రభుత్వం,ప్రజాఆహారకమిటీలపై ఆధార పడకుండా, కొంతమంది టిండిదొంగలనే తమ ధాన్య సేకరణ ఏజంట్లుగా నియమించడంవల్ల బియ్యంఅంతా దొంగమార్కెట్టుకు చేరింది. ప్రభుత్వానికి కావలసిన స్టాకు లేకపోవడంచే, ధరలకంట్రోలును అమలుపరచలేకపోయింది.

ఇలా కరువుకాటకాలవల్ల బాధపడే బెంగాలును రక్షించవలసిందని డాక్టర్ బి.సి.రాయ్ గావించిన విజ్ఞప్తి. నేటి బెంగాలుపరిస్థితులను తెలియజేస్తోంది. బెంగాల్ మెడికల్ రిలీఫ్ కోఆర్డినేషన్ కమిటీకి డాక్టరు బి. సి. రాయ్ అధ్యక్షుడు. ఆయన ఇలా విజ్ఞప్తిచేశారు :

"అసలే కరువువల్ల బాధపడే బెంగాల్‌లో కాటకాలు అనులప్రాణాలు బలిగొంటున్నాయి. ప్రతిజిల్లాలో కూడ మరణసంఖ్య అదుర్దాను కల్గించుతోంది. ప్రభుత్వ ప్రకటనను బట్టే 18 జిల్లాలలో కలరా, మలేరియా, అంటువ్యాధులుగా చెలరేగాయి. క్షామనివారణకు, వ్యాధినివారణకు కృషిచేసేవర్కర్ల రిపోర్టులనుబట్టి, ఈ అంటువ్యాధులకు గురి అయిన జనసంఖ్య 2 కోట్లు వుంటుంది.

"మశూచి విపరీతంగా విజృంభించింది. కలరా ఫిబ్రవరిలో తగ్గినట్లు కన్పించినా తిరిగి తీవ్రంగా వ్యాపించుతోంది. వీటన్నిటికీ తోడు మలేరియా తగ్గే సూచనలులేవు. కొన్నిజిల్లాలలో హెచ్చుతోంది. చిటగాంగ్, మైమన్‌సింగ్ జిల్లాలలో 100 కి 70 మంది. మిద్నపూర్‌లో 100 కి 50 మందికి పైగా మలేరియాకు గురి అయ్యారు.

"పరిస్థితు లింత విషమంగా ఉండుటను గుర్తించియే, అన్ని వైద్యసహాయ సంఘాలు కలిసి, బెంగాల్ వైద్యసహాయ సమీకరణ సంఘంగా ఏర్పడ్డాయి. మొట్టమొదట మేనెల తరువాత వైద్యసహాయం అవసరంలేదని తలచాం. కాని 1944 సంవత్సరాంతంవరకు వైద్యసహాయం అవసరమని ఇప్పుడు తేలింది.

"ప్రభుత్వం వివిధజిల్లాలకు వైద్యసహాయం అధికంచేయాలని కోరుతున్నాము. కొన్నిచోట్ల మిలిటరీ వైద్యసహాయ కేంద్రాలను మూసివేశారు. ప్రభుత్వం నిరాధారులకు నడిపే హాస్పిటల్సు సంతృప్తికరంగాలేవు. గనుక ఇంకా వైద్యసహాయం అవసరం వుంది.

"బెంగాల్ వైద్యసహాయ సమీకరణ సంఘంక్రింద 70 సంఘాలు వివిధప్రదేశాలలో పనిచేస్తున్నాయి. గత 3 నెలలలో 10 లక్షల మందికి వైద్యసహాయం చేశాయి. ఇది ప్రశంసార్హమైనా, 2 కోట్లమంది రోగులలో 10 లక్షలమందికి సహాయం చేయడం అనేది ఏమంత చాలిందికాదని గుర్తుంచుకోవాలి.

ఈ 2 కోట్లను రక్షించాల్సిన బాధ్యత ఒక్క ప్రభుత్వానిదేకాదు. ప్రజలదికూడా.

"గతసంవత్సరం కరువులో సహాయ పడినట్లుగానే ఈ సంవత్సరంకూడ వ్యాధి నివారణకు పాటుపడాలని సోదర దేశీయులను ప్రార్థించుతున్నాను: వారి గాఢ దేశభక్తిలో నాకు విశ్వాసముంది. బొంబాయిలో, యు. పి. సింధు, పంజాబు రాష్ట్రాలలో నేను సంచారం చేసినప్పుడు ప్రజలు చూపిన సానుభూతికి సంతోషించుతున్నాను.

"ఇతరరాష్ట్రాలనుండి ఒక దళము వైద్య దళాలు వచ్చి సహాయం చేస్తున్నాయి. బెంగాల్‌లోకూడ చాలమంది ముందుకు వచ్చి సహాయపడుతున్నారు. కొంతమంది ఈ సేవలోనే మరణించారు కూడా. స్థానికంగాకూడ ప్రజలుముందుకువచ్చి సహాయపడుతున్నారు.

"మందులలోకల్లా ఎక్కువ కావలసింది క్వినైన్. క్వినైన్ పంపకంలో ప్రభుత్వపద్ధతి ఇంకా బాగుపడాలి. గంధకం కొరతవల్ల గజ్జి మొదలైన వ్యాధులను నివారించడం కష్టమవుతోంది.

"బెంగాల్‌కు ఈనాడు ధనసహాయం ఎంతో అవసరం. మనం చేయగలిగిన సహాయమంతా చేయాలి. ఈ సంవత్సరం బెంగాల్ ప్రజలను రక్షించకపోతే, ఆహారం పండించేందుకు తగిన మనుష్యులుండరు. సస్యశ్యామలమైన బెంగాల్‌భూమి రుద్రభూమి అవుతుంది. వందలకొలది వైద్యసహాయ సంఘాలు మందులతో రావాలి. మావంతు కర్తవ్యాన్ని పూర్తిచేయడానికి మాకమిటీ సిద్ధంగావుంది. ఈ బ్రహ్మాండమైన కర్తవ్యాన్ని పూర్తిచేయడానికి మాకవసరమైన ధనసహాయం చేయండి.

"మానవశ్రేయస్సుకోరే మీ ఉదారతను చూపి మరొకసారి తక్షణం ధనసహాయం చేయండని విజ్ఞప్తిచేస్తున్నాము."

బెంగాల్ నిధి వసూళ్లు

—///—

	రు.	అ.	పై.
14-6-44 ప్రజాశక్తిలో ప్రకటించిన మొత్తం	8,933	10	0
నూజివీడుతాలూకా రైతుసంఘం	10	11	9
దావసుబ్బారావుగారు, కమిరి	10	0	0
పోతునూరు పార్టీసెల్	25	0	0
వేములపల్లి వాసుదేవాపుగారి పెండ్లిలోవసూలు (యార్లగడ్డ బసవయ్యగారిద్వారా)	13	0	0
పిన్నమనేని శేషాద్రిగారు, కమిరిక	10	0	0
బెజవాడ సీతన్నపేట మున్సిపల్ హాస్పిటల్ కాంపౌండరు టి. వి. నరసింహారావుగారు హుండీవసూలు	0	9	6
ఓగిరాల శివరావుగారి బాలికలు (కొవ్వూరు)	1	0	0
మూల్పూరు బొజ్జయ్యగారి స్మారకచిహ్నంగా ప్రకాశరావుగారు	10	0	0
గన్నవరం మహిళాసంఘం	1	4	0
బెజవాడ సూర్యారావుపేట బాలసంఘం	3	6	0
చిన్నబ్బిరెడ్డి, పెదపులుసుల కడపజిల్లా	5	0	0
పాగోలు (దివితాలూకా) బాలసంఘం వసూలు	3	0	0
బెజవాడ కొత్తపేట బాల, మహిళాసంఘాల వసూళ్లు	4	[illegible]	[illegible]
కొవ్వూరు చినసుబ్బారావు, తమిరిశ	5	[illegible]	[illegible]
శివపురం (చింతలపూడి తాలూకా) మహిళాసంఘం వసూలు	7	[illegible]	[illegible]
మేడా పిచ్చయ్యగారు	3	0	[illegible]
మొత్తం	9,033	0	[illegible]

ఈ మొత్తంలో 7—6—44 తేదీన బెంగాల్‌పిపుల్సురిలీఫ్‌కమిటీకి రు 8933-[illegible] పంపబడ్డాయి. మిగిలిన 118-15-[illegible] కార్యాలయంలో వున్నాయి.

కొత్తపేట (బెజవాడ) బాలసంఘ[illegible] మహిళాసంఘమూ, సూర్యారావుపేట[illegible] సంఘమూ, కొన్ని బట్టలు, బియ్య[illegible] వసూలుచేశాయి.

సవరణ

14—4—44 తేదీ ప్రజాశక్తిలో ప్రకటి[illegible] బడిన లెక్కలలో పిఠాపురం నుండి[illegible] అని పడింది. అది పిఠాపురం శ్రీ సుబ్బా[illegible] గారి పెండ్లిలో యిచ్చినది అనివుండాలి.

ఇట్లు,
సంపాదకవర్గం

పుస్తక పరిచయం

రెండు ఆకులు -- ఒక మొగ్గ

రచయిత : ముల్కరాజ్ ఆనంద్
అనువాదం : విదమర్తి అశ్వినీకుమార దత్తు
380 పేజీలు పవల: వెల రు. 3/-
పబ్లిషర్లు : విజ్ఞాన సాహిత్య సదనం, బెజవాడ.

మూలం రచించిన ముల్కరాజ్ ఆనంద్ సుప్రసిద్ధ భారత రచయితలలో ఒకరు. వారు తమ రచనలద్వారా అంతర్జాతీయ సాహిత్యములోకూడ స్థానం సంపాదించుకొన్నారు. "రెండుఆకులు ఒకమొగ్గ" అనే యీ నవలలో అస్సాం తేయాకు తోటలలో కూలీల జీవితం వర్ణించబడింది. విదేశీ పెట్టుబడిదారులు, మేస్త్రీలు, పనివారిని ఎలా పీడించుతారో కండ్లకు కట్టినట్లుగా చూపారు.

అనువాదం ఒక్కొకచోట కుంటుపడుతోంది. ఇంగ్లీషు వాక్యాలు యథాతథంగా అనువదించడంవల్ల కొన్ని చోట్ల సరిగా పడవడంలేదు. అనువాదకులు శ్రద్ధతీసుకుంటే యీ లోట్లు సరిదిద్దుకోవచ్చును.

పల్నాడులో కరువు నివారణకు ప్రజల సమీకరణ

— మా విలేఖరి

"బ్రాంతంద్రుని కోట వీరాగ్రేసరుల గన్నదినల్నాటి సీమ. నాయకురాలి యుక్త తంగమైన కార్యశూరత; బొగ్గుల్లాం కాల వాలమై, విదేశీయులను సహితం ముగ్ధులను చేయగలిగిన జాగార్లువకొండ, పల్నాటిసీమ లోనే; అనేక వరిశ్రోమంటు అవకాశం ఉన్న అభివంవన ఎంతో యుక్కుతుంది. 1921 వ వంవత్సరపు స్వాతంత్ర్య పోరాటంలో తలమానికంగా నిలిచింది పల్నాడు. అట్టి పల్నాడులో రైతు వంఘవర్కర్ల కృషిఫలితంగా నేడు ప్రజల్లో కొత్తచైతన్యం తలఘాపుతోంది. తెనాలి రైతుమహాసభకు 300 మంది రైతుల ప్రయాణమై వెళ్లారు. పల్నాటి ప్రజలను పీడించే కరువురాకాసిని నిర్మూలించుటకు నేడు యీ మహాసభ జరుగుతోంది." —అని రెండువేలమంది రైతుల యెదుట గతమాసం 18 వ తేదీని దాచేపల్లిలో జరిగిన పల్నాడు తాలూకా ప్రథమ రైతుమహాసభలో అహ్వానసంఘాధ్యక్షులైన కామ్రేడ్ కోలా సుబ్బారెడ్డి ఉపన్యాసంయిచ్చారు. కామ్రేడ్ సుబ్బారెడ్డి జైల్లో దీటెన్యూగా నిర్బంధింపబడి, యీమధ్యనే విడుదలయి వచ్చారు.

తాలూకా పరిస్థితులు

మధ్యాహ్నం ఒంటిగంటకల్లా మహాసభ పెండాల్ వద్దకు వచ్చి చేరుకుంటున్నారు ప్రజలు. తాలూకా పరిస్థితు లెలా వున్నాయో తెలుసుకుంటూ వలువైపుల కలియదిరిగా. అనేక గ్రామాలలో భూములు ఊవరక్షేత్రాలైనవి. 3 సంవత్సరాల నుండి పునాసగాని, వరిపైర్లుగాని పండలేదు. వ్యవసాయ పనిముట్లు దొరకడంలేదు. ఎరువులు శూన్యం. పశువులరేదు. వత్తిగింజలరేదు. విపరీతంగా పెరిగాయి. పశువులకు చిడ. ధాన్యంపై కంట్రోలు రాగానే, షావుకార్లు సరుకును దాచి వేశారు. తాలూకాలో 7 చోట్లమాత్రం ప్రభుత్వంతాత్కాలికంగా రేషనింగుప్రవేశపెట్టింది. కాని, 100 కి 10 మంది మాత్రమే బియ్యం తినేవారని లెక్కలు గట్టి, ఒక్కపూటకుమాత్రం రేషన్ బియ్యం యిస్తున్నారు. ధాన్యం తగినంతగా సప్లయి కావడంలేదు. పల్లెగ్రామాలలో రోగులకు, బాలింతరాండ్రకు, సహితం బియ్యం దొరకడంలేదు. 100 కి 5 గురు చొప్పున ఉన్న పెద్ద రైతులు తమవద్దనున్న వరిగెలను ప్రజలకు వినుదలం చేయడంలేదు.

మ హా స భ

ఈ పరిస్థితుల వరికట్టడానికి మహాసభ జరుగుతోంది. తాలూకాలోని 92 గ్రామాలలో 49 గ్రామాలనుండి 2.వేల మంది పురుషులు. మూడునాలుగువందలమంది స్త్రీలు. సాయంత్రం 4 గంటలయేసరికి పెండాల్ వద్దకు చేరు కున్నారు.

మాదినెపాడునుండి 300 మంది రైతులు. రామాపురం నుండి 400 మంది, ప్రభలతోను - బ్యాండువాయిద్యాలతోను, బండ్లతోను వచ్చారు. శత్రుపాలెంనుండి 10 మంది లంబాడీలుకూడా వచ్చారు.

విశాలమైన తాటాకుపందిరి, దానిచుట్టూ ఎర్రజండాలు, రైతుల కర్తవ్యాలను తెలిపే నినాదాలు, ప్రదర్శనశాల. పీటికి సమీపంలో భోజనశాల - ఇవి ఏర్పాట్లు. ముందు 'హనుమంతు' గేటు ఉంది. కాంగ్రెసు ఆదేశానుసారం పొరెడ్డు సత్యాగ్రహానికి నాయకత్వం వహించి, మిలిటరీ కాల్పులకు గురియై, వీరమరణమునొందిన మంచాలపాటి గ్రామవాస్తవ్యుడే కన్నెగంటి హనుమంతు.

సోవియట్ చిత్రప్రదర్శనంలో రైతులు-కూలీలు, స్త్రీలు ఎలా సర్వతోముఖంగా అభివృద్ధి పొందుతున్నారో చూప బడింది. ప్రేక్షకులు లివిచూచి, ప్రపంచంలో యట్టి సౌఖ్య అనుభవించుతూన్న ప్రజలు ఉన్నారా! అని ఆశ్చర్యాన్ని వెల్లడించారు. బెంగాల్ కరవు దృశ్యాలను చూచిన వారి జనులు "పేమే వమకుంటే, మాకంటె దౌర్భాగ్యులున్నారే!" అని కంట తడిపెట్టారు.

ప్రభుత్వ ఆరోగ్య, పశు, శాఖలవారుకూడా తమ ప్రదర్శనాలను చూపెట్టారు.

సాయంత్రం 5 గంటలకు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఎర్రజండాను ఎగురవేస్తూ, కార్మిక-కర్షకపతాకం క్రింద కాల్వక కరువునివారణకు పాగిపోదామని ఉద్బోధించారు. కామ్రేడ్ కొల్లా వెంకయ్య మహాసభను ప్రారంభిస్తూ బెంగాల్, ఒరిస్సా, మలబారు కరువులకు కారణం నిలవ వ్యాపారస్తులు, ప్రభుత్వ అసమర్థత తప్ప మరొకటి కాదని స్పష్టీకరించారు. పల్నాడు కరువునివారణకమిటీ సభ్యులు పల్లపుతాలూకాలలో ప్రచారంచేస్తే, ధాన్యం తప్పక సప్లయిదొరుకునని రూఢియిచ్చారు. తెనాలి, రేపల్లెతాలూకాల రైతుసంఘకార్యదర్శులు ఉపన్యాసవేదిక ఎక్కి, తమప్రాంతాలనుండి పల్నాడుకు విరిగా ధాన్యంసప్లయి అయేటట్లు చూస్తామని వాగ్దానంచేసినప్పుడు ప్రేక్షకుల కరతాళధ్వనులు మిన్నుముట్టాయి. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాధ్యక్షుడు, కామ్రేడ్ కవియాలగోపాలరావు మహాసభ కధ్యక్షత వహిస్తూ అఖిలభారత రైతుసంఘ పాలసీని వివరించి, వివిధ పక్షాలకుచెందిన రైతుశ్రేయోభిలాషులందరు రైతుసంఘంలో చేరి పనిచేయుటకు ఎలా అవకాశంఉందో వివరించారు. శ్రీవాకంపట్టపల్లిగారు(రెంటచింతల) కాకానరయులశేషయ్య, కావూరి వెంకయ్యగారలు (గురజాల సుప్రసిద్ధ కాంగ్రెసు వాదులు); కరీంసాహెబ్, కేశవరెడ్డిగారలు (దాచేపల్లి) తాలూకాయందలి ప్రజలయిబ్బందులను వివరించారు.

వైజ్ఞానిక ప్రదర్శనాలు

రాత్రి 10½ నుండి 3½ వరకు వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగినవి. 6 వేలమంది ప్రజలు క్రిక్కిరిసి కూర్చున్నారు. వీరిలో స్త్రీలు వెయ్యిమంది. 1931 లో మహాత్ముడు వచ్చి నప్పుడుతప్ప మరెప్పుడు యింతమంది రాలేదన్నారు. జోరుగా గాలి వీచినా ఆగింది. జిల్లా కమ్యూనిస్టుపార్టీ దళంవారు "కష్టజీవి" బుర్రకథ చెప్పారు. వకీయవేషాలు వేసిన రామాపురం దళాన్ని చూచి, "మావాళ్లింతవారైనా రండి!" అని ఉబ్బిపోయారు. స్త్రీలు వేదికపైకెక్కి పాటలు పాడుతూంటే, వారి ధైర్యంచూచి ఆశ్చర్యపోయారు. ఈ ప్రాచీన కళారూపాలద్వారా రైతుసంఘ ప్రచారకులు ప్రజల రాజకీయ, సాంఘిక స్థితిగతులను కళ్ళకు కట్టినట్లు వివరించారు.

ప్రతినిధుల సమావేశం

మరునాడు, అనగా 19 వ తేదీని ప్రతినిధుల సమావేశం జరిగింది. 19 గ్రామాలనుండి 55 గురు ప్రతినిధులు హాజరయారు. కామ్రేడ్ నదింపిల్లి సుబ్బారావు రైతువర్కర్ల కృషినిగూర్చి రిపోర్టు యిస్తూ యిలాచెప్పారు. పైర్లు పోయి నప్పుడు శిస్తు రెమిషన్‌కై 7 గ్రామాలనుండి మహజర్లు పంపించారు. అన్నిపక్షాల దేశభక్తులతోగూడిన 'తాలూకా కరువునివారణకమిటీ' స్థాపించబడింది. ఆహారకమిటీలకు, కో-ఆపరేటివ్ స్టోర్సుకు, ధాన్యం తెనాలి తాలూకా రైతు సంఘంద్వారా పంపుటకు పోగుచేశారు. పిడుగురాళ్ళ, జాలకల్లో వర్తకులు దాచిన 100 బస్తాల జొన్నలస్టాకును బయటికి తీయించి అమ్మించారు. 4 గ్రామాలలో ఎరువులకు అప్పుదరఖాస్తులు పెట్టించారు. ప్రాజెక్టుల నిర్మాణానికి ఆందోళన చేస్తున్నారు. పెద్దరైతులనుండి ధాన్యం సరసమైన ధరలకు పంపిణీ చేయవలసిందని ప్రోత్సహిస్తున్నారు. ఇతర డెలిగేట్సుకూడా తమతమ గ్రామాల పరిస్థితులను తెలియజేశారు.

"గ్రామాల్లో ధాన్యంలేదు. ప్రభుత్వం ఉదాసీనత వహిస్తోంది. నిలవ వ్యాపారస్తులు సరుకును దాచివేస్తున్నారు. చిమకు యింకా పదనందువ పెద్ద రైతులు ధాన్యం కొలవడంలేదు. కూలీలు బ్రతకలేక మైమూరు, మదరాసులకు కుటుంబాలతోసహా వలస పోతున్నారు." ఇదీ వారి రిపోర్టుల సారాంశం.

తీ ర్మా నా లు

సమావేశంలో అజాద్‌పతి, కస్తూరిబా, వి. వి. గిరిగారల మరణానికి సంతాపం వెల్లడించారు. మహాత్ముని విడుదలకై సంతోషాన్ని తెలియజేస్తూ, యితర కాంగ్రెసు నాయకులందరినీ కూడా విడుదలచేయవలసిందని కోరారు. తాలూకాలో కరువునివారణకై ... కరువునివారణ కమిటీని ప్రభుత్వం ... అని, ఆహారకమిటీలను ... ఏర్పరచాలని, తాత్కాలికంగా రేషనింగుపెట్టిన 7 సెంటర్లలో తగినంతస్టాకును సప్లయిచేస్తూ ... అనుబంధపాంతాలకు తీర్మానించారు. ... సెంటర్లపై ఆధారపడే గ్రామాలకు ... పై వెళ్ళునట్టు ప్రభుత్వంచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉత్తరప్రాంతమైన రైతుల కరువుల ... అవసరాలకుపోను మిగతాధాన్యాన్ని వీరికు ... ధరలకుఅమ్మవలసిందని విజ్ఞప్తిచేశారు. అధికారులు ... గాను మేళ్ళవాగు, చంద్రవంక, నాగిలేరు, గో... మొదలైన ప్రాజెక్టులను నిర్మించాలి; ఎరువులు, విత్తనాలు చౌకధరలకు సప్లయిచేయవలసిందని ... న్యాన్ని కోరారు. కార్యసంఘంలో 1000 యకరాలు, ... రాళ్లవద్ద కోవంకలో 600 యకరాలు. మాదినె... 300 యకరాలు. అడవి బంజర్లను "కుప్పకవద్ద..." సాగుకు యివ్వవలసిందని (3 సంవత్సరాల ... అడవిని కొట్టివేయునప్పుడు వంతుల ప్రకారం ... కోరారు. చెరువుల లోతట్టులు మరమ్మతుచేయించవలసిందని కూడా తీర్మానించారు.

ఇప్పటికి తాలూకాలో మొత్తం 12 గ్రామాలలో ... రైతుసంఘ సభ్యత్వం ఉన్నదనీ, యికమీదట ... గ్రామాలలో రైతుసంఘ, 'ఆహారకమిటీల ఏర్పాటు ... చూడాలనీ, కృతనిశ్చయంతో ప్రతినిధులు సమావేశానంతరం ఎవరి గ్రామాలకు వారు వెళ్ళిపోయారు.

ము గిం పు

మహాసభ జయప్రదంగా జరగడానికి, అహ్వానసంఘం వారికి శ్రమలేకుండా చేయడానికి, తండలాది రైతులు చల్దిమూటలు తెచ్చుకొని వచ్చారు. ప్రచారకుల ... చేసిన సహాయంవల్ల, గ్రామ కుమ్మరుల ఉచితసేవవల్ల, కామ్రేడ్స్ రాఘయ్య, సత్యనారాయణరెడ్డిగారల కృషి ... భోజన ఏర్పాట్లు ఘనతమైనై. కుల, మత విచక్షణలేకుండా అందరూకలిసి భోజనాలుచేయడం రైతుల సంఘైక్యానికొక చిహ్నం. పరి అవసరంలో వాలంటీర్లు నీళ్లు ... తూంటే, ఒక రైతువచ్చి, వాలంటీరువద్దనున్న ... కొని, స్వయంగా నీళ్ళు చల్లిపోయాడు.

ఈ మహాసభను నిర్వహించుటకు రైతువర్కర్లు 15 రోజుల్లో రు. 550 వసూలు చేయగలిగారంటే, రైతులు నిరుపేదలైనప్పటికీ తమ సంస్థను బలపరచుకోవడంలో ఎంత శ్రద్ధ చూపెడుతున్నారో బోధపడుతుంది. అంతేకాదు. తాలూకాయందలి పెద్దరైతులు, వర్తకులు, కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులుకలిసి మహాసభను జయప్రదంగా నిర్వహించుటలో తోడ్పడ్డారు. ఐక్యకృషికి యీమహాసభ ఒక నిదర్శనం. మర్రోజునుండి ధనికులు కొందరు "ధాన్యం తెప్పించే ఏర్పాట్లు చేయండి బాబూ; పెట్టుబడి పెడతాం" అని అడగటం మొదలుపెట్టారు.

రైతు గేయాలు నేర్చుకొని పాడాలనే కాంక్ష పండుకొర్ది రైతుయువకుల్లో మొలకెత్తింది. ఒక్క పూటలో బుక్‌స్టాల్‌వద్ద రు 22-10-0 విలువగల "రైతుకూలీపాటలు" "బెంగాల్ కరువు బుర్రకథ" అమ్ముడుపోయాయి.

మాదినెపాడు వాలంటీర్లకు, రామాపురం బుర్రకథ పెట్టుకు, ఎక్కువవిరాళాలు ప్రోగుచేసిన దాచేపల్లి గ్రామానికి అహ్వానసంఘం ఎర్రజండాలను బహుమతిగా యిచ్చింది. 16 గ్రామాలలో వసూలైన రు. 550 లలో రు. 125 తాలూకా రైతుసంఘంపేర నిల్వఉంది.

ప్రథమ ప్రయత్నమే అయినా, యీమహాసభ పల్నాడు ప్రజాశిద్యమ చరిత్రలో ముఖ్యమైనఘట్టం. కరువు సమస్యా పరిష్కారానికి పాటుపడటమనే మహత్తర కర్తవ్యాన్ని గుంటూరుజిల్లా ప్రజలు, వివిధపార్టీల దేశభక్తులు, కలిసి పనిచేయుటద్వారా నెరవేర్చవలసియుంది. ప్రజాసంస్థలు, ప్రజాసేవకులు, తమవంతు కర్తవ్యాన్ని బాధ్యతతో నెరవేరిస్తే పల్నాడు ప్రజలను కరువురాకాసినుండి కాపాడగలుగుతారు.

'ప్రజలమేలుకోరటం వ్యాపారధర్మం'

(1 పేజీ తరువాయి) గలమని చెప్పారు. బాపట్లతాలూకా తరఫున వి. శ్రీరాములు గారు తమ తాలూకా యిప్పుడే ఉత్పత్తులేవి కాని వ్యయంసంపూర్ణమైన తాలూకా అయినప్పటికి యితరతాలూకాల ప్రభావం తమ తాలూకాపై గూడ పడుతోందని, నర్సరావుపేట తాలూకా నుండి వర్తకులువచ్చి రహస్యంగా రేటూరు, కారంచేడు ప్రాంతాల్లో అధికధరలకు కొనుక్కుపోతుంటే, దాని ప్రభావం తాలూకాలోని పట్టణాల్లోనూ, పేద పల్లెల్లోనూ కనబడుతూంది అని చెప్పారు. గుంటూరుతాలూకా తరఫున శ్రీ నెలకుదిటి నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ తమ తాలూకాలో సగభాగం మాగాణిప్రాంతమని, మిగతా మెట్టప్రాంతంలో ఎక్కువగా వ్యాపారపంటలు వేయటంవల్ల ఆహారపంటలుతగ్గిపోయి కొరత ప్రాంతాల్లో చేరుతుందని, బియ్యం ఇతర ప్రాంతాలవారు సప్లయిచేయవలసిన అవసరం వుందని చెప్పారు. ఒంగోలుతాలూకాలో మలేరియా నివారణకమిటీ తరఫున పొదిలి ప్రాంతంలో పనిచేస్తున్న డాక్టర్ వేణుగోపాలనాయుడు గారు మలేరియా పరిస్థితులను, అక్కడ ప్రజాసేవకులు చేస్తున్నకృషిని వివరించారు. ఒంగోలుతాలూకాకు సుమారు ప్రతియేటా లక్షయేబదివేల బస్తాలు ఇతరప్రాంతాలనుండి దిగుమతి చేయవలసివస్తుందని అంచనా వేశారు. వినుకొండ తాలూకా తరఫున శ్రీ తురుమెళ్ల సీతారామయ్యగారు మాట్లాడుతూ వినుకొండ నెల్లూరు పల్నాడుల మధ్య వుండటంతో, వ్యాపారంలో పోటీ హెచ్చుగా వుండటంవల్ల బియ్యం ధర రూపాయికి 3 సేర్లవరకూ పెరిగి పోయిందని, కరువొచ్చి కరువుకాలుతున్నా అడగలేనంత వెనకబడివున్న ఆతాలూకాను కాపాడవలసినబాధ్యత యితర తాలూకాలపై వున్నదని విజ్ఞప్తిచేశారు. తదుపరి గుంటూరు పట్టణ ఆహారకమిటీతరఫున శ్రీ హమీద్ యమ్. బావాకృష్ణగారు కంట్రోలు, రేషనింగులకు వ్యతిరేకంగా చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ ఉపన్యసించారు. ప్రభుత్వకోశ్యం లేకుండా వుంటే పరిస్థితులు బాగుంటాయనే దొంగ వ్యాపారుల మోసపు మాటల్లోని యదార్థాన్ని చెపుతూ, యిదంతా వారి యిష్టంవచ్చిన లాభాలను గుంజటానికి ప్రజలను కరువుతో మాడ్చటానికి, చేసేప్రయత్నమేననీ; ప్రభుత్వ యేర్పాట్లలోని లోటు నాధారం చేసుకొని యీ దుష్ప్రచారం చేస్తున్నారనీ హెచ్చరించారు.

"ఏనాడైతే బియ్యం అమ్మేచోట గట్టిగా కంట్రోలు ధరకు అమ్మించటానికి పట్టుబడతామో, ఆనాడే దొంగమార్కెట్టు పోతుందని" గుంటూరు మ్యునిసిపల్ చైర్మన్ శ్రీ తెల్లా కుల జాలయ్యగారు చెప్పారు. మిల్లు యజమానికి-ప్రజలకు మధ్య చిల్లర వ్యాపారస్తులుండటంవల్ల అటు మిల్లు యజమానికి, ఇటు వినియోగదారులకూ లాభంలేకుండా మధ్య మరొకరు మింగేస్తున్నారని చెప్పారు. చిల్లర వ్యాపారులు లేకుండా లాభమంతా మిల్లు యజమానులేమూటగట్టాలను వివాదాన్ని యిచ్చారు. ఇది చాలా అక్రమమైన సూచన. అనేకుల జీవనాధారంపై దెబ్బకొట్టే వాదన. అందుకే గుంటూరు చాంబర్ ఆఫ్ కామర్సు కార్యదర్శి శ్రీ రాచపూడి సుబ్బారావుగారు తమ ఉపన్యాసంలో సమంజసమైన సలహా ఇచ్చారు. "ప్రజలు బాగుంటేనే వర్తకులకు వ్యాపారమనేది వుంటుంది. ప్రజలమేలు కోరటం వ్యాపారధర్మం" అన్నారు.

తీర్మానాలు

"సమ్మెట పలకో రెండు ప్రధానమైన తీర్మానాలు చేయబడ్డాయి. కమాండీరింగు చేసేటప్పుడు ఉద్యోగులు గ్రామఆహారకమిటీలను గాని, ఇతర ప్రజాసంఘాలను గాని సంప్రదించి గ్రామ అవసరాలకుపోను మిగులు ధాన్యాన్నే కమాండీరు చేసేట్లు సూచనలివ్వాలని కలెక్టరుగారిని కోరారు. బాదువుగా వారు వుంటూ, తమ కనీస అవసరాలుపోను మిగతా ధాన్యాన్ని కొరతప్రాంతాల ప్రజలను రక్షించటానికి ప్రభుత్వానికిగాని, వర్తకులున్నవారికి గాని విడుదలచేయాలని రైతులకు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

వివిధ ప్రాంతాల ప్రముఖులతో గూడిన జిల్లా ఆహారకమిటీ యెన్నికలు జరిగాయి. అధ్యక్షులు తమ అంత్యోపన్యాసంలో పల్నాడు క్షామనివారణసంఘ కృషిలో తమ అనుభవాలను ప్రతినిధులకు వివరీకరించారు. సభా కార్యక్రమాన్ని ముగిస్తూ శ్రీ కల్లూరాయి గారు ఉద్రేకపూరితమైన ఉపన్యాసాన్ని చ్చారు. "మనం మూడు ముఖ్యమైన సూత్రాలు గుర్తుంచుకొని పనిచేయాలి:

1. తన దేశంలో తాను పండించుకొని అనుభవించటానికి ప్రతివారికి హక్కున్నది.

2. తన అవసరానికంటె యెక్కువ ఆర్జించటం దొంగసొమ్ము.

3. ఇతరులను యిబ్బందుల పాలుచేసి, స్వార్థంతో తాను అనుభవించ చూసేవాడు, భర్తృహరి చెప్పినట్లు దైత్యుడు. ఈ మూడు ముఖ్యసూత్రాలను మనసులో వుంచుకు పని చేయాలి. అమెరికాలో ఒకవైపు అనేక వేల మంది ఆకలితోమాడుతున్నా ఎంతో గోధుమ పంటను తగులబెడుతుంటారు. ఒకవైపు బీద లంతా పొట్టగడవకపస్తుంటే, మరోవైపు వ్యాంకుల్లో ధాతాలు 8 అంతెల్లోకి పెరిగిపోతాయి. ఇలాంటి అన్యాయాలు మనదేశంలోనూ జరగకుండా చూడాలి" అని చెప్పి ముగించారు. "పచ్చపచ్చగ పెరిగి పండి వారిగున్నాము, ప్రజకు పప్పందించరావా" అనే పంటపేము వినుపుతో సభ సమాప్తమయింది.

జిల్లాలో ఆహార పరిస్థితులు తీవ్రరూపం దాలుస్తూ మెట్టప్రాంతాల్లోనూ, పట్టణాల్లోనూ ఆహారపదార్థాలు అందక అవస్థపడుతూన్న యీ సమయంలో; ఒంగోలు తాలూకా కొత్తపట్నం ప్రాంతంలోనూ, బాపట్లతాలూకా అప్పాపురం ప్రాజెక్టు ప్రాంతంలోనూ, మలేరియా విపరీతంగా వ్యాపించిన యీపరిస్థితుల్లో-వివిధ ప్రాంతాల్లోని ప్రముఖులతోగూడిన ప్రజా ఆహారకమిటీ యేర్పడటం, దీనికి శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి వంటి పెద్దల ఆశీర్వచనాలు తోడ్పడటం ప్రజాసేవకుల్లో యెంతో ఉత్సాహాన్ని, ధైర్యాన్ని కలిగించగలవు. జిల్లా వ్యాపితంగా యెదుర్కొన్న యీసమస్యను పరిష్కరించి, ప్రజలను కాపాడుకోవటానికి సులభమైన మార్గం యేర్పడింది.

జిల్లా ఆహారకమిటీ

అధ్యక్షుడు: పి. యస్. కల్లూరాయిగారు. (బాపట్ల)

ఉపాధ్యక్షులు: పేరి చలపతిగారు

నాగం సుబ్బవర్లిగారు

జనాబ్ వహాబ్‌సాహెబ్‌గారు (తెనాలి మునిసిపల్ చైర్మన్)

చదలవాడ ఉమామహేశ్వరావుగారు

ప్రధాన కార్యదర్శి: యస్. వి. యల్. నరసింహంగారు (బి.ఏ.బి.యల్.)

సంయుక్త కార్యదర్శులు:

కనగాల కుటుంబరావుగారు (గుంటూరు జిల్లా రైతుసంఘ కార్యదర్శి)

జి. వి. చౌదరిగారు (బాపట్ల)

కోశాధికారి: షప్పుటూరి వెంకటసుబ్బారావుగారు (కాంగ్రెసు యం.యల్.ఏ.)

వీరితోబాటు 16 గురు కార్యనిర్వాహక సభ్యులుకూడా ఎన్నుకోబడ్డారు. వీరిలో కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులు, ముస్లిం లీగర్లు, జస్టిసుపార్టీవారు, ఏపార్టీకి చెందని యితర ప్రముఖులు ఉన్నారు.

రైల్వే చౌకడిపోల సలహాకమిటీలు

●

కార్మికసంఘ ప్రాతినిధ్యం

రైల్వే అధికారులు పనివారల ఉపయోగార్థం చౌకడిపోలు తెరిచినప్పటినుంచి యూనియన్ సలహాకమిటీలను యేర్పరచి, వాటి సూచనలనుతీసుకోవాలని రైల్వేకార్మికసంఘం ఆందోళనచేసింది. ఈఆందోళనను నిర్లక్ష్యం చేస్తూ పనివారలనులోకొట్టుటకు జనరల్ మేనేజరు మార్చినెలలో సలహాకమిటీలను ఏర్పాటు చేస్తూ ఒక సర్క్యులరు పంపారు. దీని ప్రకారం యీ కమిటీలో జనరల్ మేనేజరు ముగ్గురు సభ్యులను నియమిస్తారు. మరి ముగ్గురు సభ్యులను లోకోయింజనీరింగు ట్రాఫిక్ డిపార్టుమెంటు వర్కర్లు నేరుగా యెన్నుకుంటారు. ఈ కమిటీలో తనకు చేతులు యెత్తేవారిని నియమించుటయేగాక, రైల్వే అధికారులచే గుర్తించబడిన యూనియన్‌కు ప్రాతినిధ్యమేలేకుండా చేశారు.

ఈసమస్యపై కార్మికయూనియన్ ఆందోళన తీవ్రమయింది. తత్ఫలితంగా మే నెలలో జనరల్ మేనేజరు తన పూర్వపు సర్క్యులర్‌ను ఉపసంహరించుకొని, యూనియన్‌కు ప్రాతినిధ్యమిస్తూ మరొక సర్క్యులర్ జారీ చేశారు. దీనిప్రకారం చౌకడిపోలు వున్న చోట్ల సలహాకమిటీలు యేర్పరచబడతాయి. మొత్తం 8 మంది యీ కమిటీలలో సభ్యులు వుంటారు. యూనియన్‌కు 2 స్థానాలు ప్రత్యేకించబడ్డాయి. వీటికి యూనియన్ నియమిస్తుంది. మిగిలిన 6 స్థానాలకు డిపార్టుమెంటువారీగా, యిద్దరిద్దరి చొప్పున లోకో ఇంజనీరింగు ట్రాఫిక్‌లలో పనిచేయువారు యెన్నుకుంటారు. మేనేజరు, ఈ కమిటీకి సీనియర్ ఆఫీసరును కాని, సబార్డినేటును గాని నియమిస్తారు. ఈ సలహా కమిటీలు చౌకడిపోలు పెట్టవలసిన కేంద్రాలనుగూర్చి, డిపోలు పనిచేయవలసిన గంటలను గూర్చి, సరుకు నాణ్యాన్ని గురించి, యెక్కువ రేషనులను గురించి సూచన లివ్వవచ్చును. డిపోలవద్ద జరిగే అన్యాయాలను గూర్చి జాగ్రతవహించవచ్చును.

యూనియన్ మిగిలిన స్థానాలకు పోటీ చేస్తుందని తెలుస్తున్నది. ఈకమిటీలద్వారా యూనియన్ చౌక డిపోలలో కార్మికులకు యేదైన సరుకు అందునట్లు చేయవచ్చును; ఇతర అన్యాయాలనుకూడ అరికట్టవచ్చును. మర్నాడు మున్సిపల్ చైర్మన్‌గారి వద్దకు స్టాండుల విషయమై రాయబారం వెళ్ళగా, వారు మొత్తం 10 స్టాండ్లు యేర్పాటు చేస్తామన్నారు. సంఘంలో 207 మంది సభ్యులు చేరారు. దానికి కామ్రేడ్ రత్నం అధ్యక్షుడు.

తెనాలి ప్రెస్‌వర్కర్లు అందోళన

ధరలు విపరీతంగా పెరిగినా, ప్రెస్ యజమానులు వర్కర్లకు కరువుభత్యం నామమాత్రంగా మాత్రమే యిస్తున్నారు. మొత్తం 6 ప్రెస్‌లుంటే, అందులో ఒక ప్రెస్‌లో రు. 4, రెండుప్రెస్‌లలో రు. 2, ఒకప్రెస్‌లో రూపాయికి 0-2-0 మాత్రమే యిస్తున్నారు. ఒకప్రెస్‌లో కరువుభత్యమే యివ్వటంలేదు. ఓవరుటైముచేస్తే, 7 గంటలకు ఒకరోజు జీతం యిస్తారు. ప్రెస్‌కార్మికులు రు. 10 లు. అంతకు తక్కువ జీతాలవారికి రూపాయికి 0-8-0; రు. 20 లు. అంతకు లోపువారికి రూపాయికి 0-6-4; రు. 20 పై జీతాలవారికి రూపాయికి 0-4-0 కరువుభత్యం యివ్వాలని కోరారు. ఓవరుటైముకు 6 గంటలకు రోజు జీతం కావాలన్నారు.

యజమానులు యీ కోర్కెలను నిరాకరించారు. రు. 20 జీతాలు, అంతకుతక్కువ జీతాలు పుచ్చుకొనేవారికి రు. 4, అంతకు మించిన జీతాలు పుచ్చుకునేవారికి రు. 5 కరువుభత్యం 1-1-42 తేదినవున్న జీతాలకు కలిపి, వరిచూసి 1-1-45 నుంచి యిస్తామన్నారు. అంటే 1-1-42 తేదీన ఇవ్వబడిన జీతాలకు రు. 4, 5 కరువుభత్యం కలుపుతారు. ఈ మొత్తమునుబట్టి 1-1-45 తేదీన జీతాలు సరిచేస్తారు. అలాకల్పిన మొత్తాలకన్నా 1-1-45 న యిచ్చేజీతం అధికంగావుంటే తగ్గిస్తారుకూడ.

ఓవరుటైమువిషయంలోకూడ మార్పులేదన్నారు. కార్మికులలో అసంతృప్తి అధికమయింది. యజమానుల విపరీత వైఖరి కార్మికులను రెచ్చకొట్టుతున్నది. కార్మికుల కోర్కెలు అతిసామాన్యమైనవి. యజమానులు యీ వింతపోకడను అచరణలోనికి రానియ్యకుండ, ప్రభుత్వం జోక్యం కలుగజేసుకోవాలి.

★

వైజాగ్ రిక్షాకార్మికులు

పోలీసు జులుం భరించలేక 24-6-44 తేదీని రిక్షాలు లాగడం మానేశారు. వారందరు కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులో సమావేశమై సంఘంగా యేర్పడి ఊరేగింపుగా పోలీసుస్టేషనుకు వెళ్ళి, తమ కష్టాలు తెలియచేశారు. లంచగొండి తనాన్ని అరికడతామని, ప్రక్కసందులో రిక్షాలు నిలిపితే కేసులు బనాయించమని (స్టాండు యేర్పడే వరకు,) కార్మికులను పోలీసులు కొట్టకూడదని షరతులను పోలీసు అధికారులు అంగీకరించారు.

తాడేపల్లి బట్టలమిల్లు కార్మికులు

ఇక్కడ 350 మంది పనిచేస్తున్నారు. సంఘం స్థాపించుకుని రూపాయికి అర్ధణ కరువుభత్యం బోనసు సంపాదించుకొన్నారు. అసిస్టెంటు మేనేజరుకు సంఘం అంటే గిట్టటంలేదు. వార్పింగు డిపార్టుమెంటులో మాలు సరియైనది లేకపోవడం, మిషనుకుపిన్నులు లేకపోవడంవల్ల పని సాగుటలేదు. ఈలోట్లు సరిదిద్ది ఉత్పత్తి అధికంచేయుటకు మారుగా, అసిస్టెంటుమేనేజరు కార్మికులమీద విరుచుకు పడుతున్నారు. జుల్మానాలు వేయటం, కార్మికులుచేసిన పని బాగాలేదని వ్యర్థపరచి వారి జీతాలు తక్కువపరచటం, ఇతనికి పరిపాటైంది. కార్మికులు రెచ్చిపోకుండా ఉత్పత్తిని సాగిస్తున్నారు. వెంటనే ప్రభుత్వం కలుగచేసుకోవాలి.

★ యుద్ధసమీక్ష

తెల్లరష్యాలో రెడార్మీ అఖండ విజయాలు

మాస్కోలో ఫిరంగి ధ్వనులతో దిక్కులు పిక్కటిల్లిపోతున్నాయి. మాస్కో పొలిమేరలలోనే ఏమైనాసరే మాస్కోను పట్టుకోవాలనుకొన్న నాజీరాక్షసులు తరిమిదిన ఫిరంగిగుండ్ల ధ్వనులు కావివి. పాటిలేని కార్యసాహసాలను ప్రదర్శించి శత్రువును ఎదిరించి తీవ్రగమనంతో ముందుకురుకుతూ, దిన దినమూ రెడ్‌ఆర్మీ సాధించే విజయాలను హర్షించుతూ మ్రోగే ఫిరంగుల మంగళ వాద్యాలవి.

విటెబ్స్క్, ఓర్షా, మొగిలెవ్, జ్లోబిన్, వరుస వరుసనే రెడార్మీచేతిక్కాయి. 250 మైళ్ళ పొడవున ఈ ముఖ్య దుర్గశ్రేణులు కూలటంతో, నాజీల ప్రధాన రక్షణశ్రేణి భగ్నమయింది "మాతృదేశ రక్షణశ్రేణి" అని దీనికి వాళ్ళు పేరుపెట్టుకున్నారు కూడా. తెల్లరష్యా రాజధానియగు మిన్స్కును నాల్గువైపులా సమీపించుతున్నాయి. మిన్స్కుకు ఈశాన్యంగా వున్న లెపెల్, బోరిసావ్‌లు సోవియటు సైన్యాల చేతిక్కాయి. మిన్స్కుకు నైరుతిగానున్న బొబ్రూయిస్క్, దక్షిణాన స్లట్స్కు రెడ్‌ఆర్మీ చేతిక్కాయి. వేలకొలది గ్రామాలను, పట్టణాలను విముక్తిచేస్తూ, రెడ్‌ఆర్మీ మిన్స్కును సమీపించుతోంది. సమీపించుటేగాదు. మిన్స్కు చుట్టూ బ్రహ్మాండమైన వలయం పన్నడానికి మిన్స్కుకు వాయువ్య నైరుతిదిశలగా కూడా రెడ్‌ఆర్మీ సేనలు పురోగమించుతున్నాయి. విల్నా, గ్రాడ్నోయి అనుపట్టణాలను పట్టుకోవడంతో 1939 నాటిసరిహద్దులను సోవియటు దాటింది. విల్నా, లిథూనియా ముఖ్యపట్టణమైన విల్నాకు సమీపంలోవుంది. ఇంతేగాక ఒకచోట సోవియటు సేనలు మిన్స్కుకు 12 మైళ్ళలోకి వచ్చాయి. మిన్స్కునుండి పశ్చిమానికిపోయే రైళ్ళను గండికొట్టాయి.

మిన్స్కు పట్టణం గోమెల్-విల్నా రైలు మార్గానికి, మాస్కో-వార్సా ట్రంకు రైలు మార్గానికికూడలి. మిన్స్కు విముక్తి పొందుసరిహద్దుగు బ్రెస్ట్‌లిటావ్స్కుపైకి దారితీస్తుంది. నాజీలు తమ జర్మనీ సరిహద్దుననే పోరాడ వలసినరోజు ఎంతో దూరానలేదు.

ఈ విజయాలలోని అంతరార్థం ఏమిటి? జర్మను సైనికుల మనోనిబ్బరం చెడిపోయిందనడానికి వేలకొలదిగా జర్మను సైనికులుతమ ఆయుధాలను క్రిందపారవేయడమే నిదర్శనం. ఇటీవలి యుద్ధాలలో లక్షమందివరకు జర్మన్లు మరణించడమో, గాయపడటమో, ఖైదీలగా చిక్కడమో జరిగింది. చరిత్రలో ఎన్నడూ ఎరుగని ఓటమి నాజీలకు సంప్రాప్తించుతోందని ఒక సోవియటు సైన్యాధిపతి అన్నాడు.



ఫిన్లండులో

కరేలియన్ సోవియటుకు ముఖ్యపట్టణమైన పెట్రోజావోడ్స్కును రెడ్‌ఆర్మీ విముక్తి చేసింది. ఇది ఒనేగా సరస్సుకు పడమటి తీరానవుంది మర్మాన్స్కు రైల్వే మార్గం అంతా సోవియటువశమయింది.

ఫిన్లండు పరిపాలకవర్గం జర్మనీ తొత్తులుగా ఎలాపనిచేస్తున్నారో [illegible] ఫిన్లండు-జర్మనీ ఒడంబడిక తెలియజేస్తూంది.

రిబ్బెన్‌ట్రాప్ ఫిన్లండువెళ్లాడు. ఫిన్లండును ఉచ్చులో బిగించే మరో ఒడంబడిక చేసుకొన్నాడు. తమతో చెప్పకుండా విడిగా సోవియటుతో ఫిన్లండు సంధిచేసుకోరాదన్నాడు. ఫిన్నిష్‌ప్రభుత్వం శాసనసభతో సంప్రదించి పైఒడంబడిక చేసుకోడానికి దమ్ములు లేకపోయినాయి. అందుకనిఅది, శాసనసభతో సంప్రదించకుండానే ఒడంబడిక చేసుకొంది.

జర్మనీకి తనకేదిక్కులేనప్పుడు, ఫిన్లండుకు చేసే సహాయం ఏమంతవుండదు. ఇప్పుడు పెట్టుమోసోవున్న 7 జర్మనుడివిజన్లు నార్వేను రక్షించుకొనేందుకు తీవ్రంగా పోరాడవచ్చు. అయినా, సోవియటు విజయరథంక్రింద నాజీ సేనలు నలిగిచావకతప్పదు. ఫిన్లండు ప్రజలకు విముక్తి తప్పదు.

బ్రిటన్ ఇదివరకే ఫిన్లండుపై యుద్ధం ప్రకటించింది. ఇన్నాళ్లూ అమెరికాలోని అభివృద్ధి నిరోధకులు ఫిన్లండుపై యుద్ధం ప్రకటించకుండా అమెరికాను ఆపగల్గారు. కాని ఫిన్లాండు తుదిగడియ సమీపించుటతో ఆఆర్థంకికూడ కూలిపోయింది.

ఎట్టకేలకు ఫిన్లండుతో అమెరికా తెగతెంపులు చేసికొన్నందుకు సంతోషించాలి.

ఫ్రాన్సులో

చెర్‌బర్గు మిత్రసేనల వశమయింది. దీనితో ఫ్రాన్సులో అదనపు సేనలను ఆయుధాలనుచేర్చడానికి వీలైన పెద్దకేంద్రం ఒకటి మిత్రసేనలకు ఏర్పడింది. ఇప్పుడు కాన్‌వద్ద భీషణయుద్ధం జరుగుతోంది. కాన్ పారిస్ వెళ్లే ముఖ్య రైలుమార్గంలో వుంది. కాన్, పారిస్‌కు 140 మైళ్ళలో వుంది. అందుకనే ఇక్కడ తీవ్రయుద్ధం జరుగుతోంది.

కాన్‌కు ఆగ్నేయంగా జనరల్ మాంట్‌గోమెరీదాడి ధాటి సాగించారు. ఓడన్‌నదిపై మిత్రసేనలు వంతెన ముఖ ఏర్పాట్లు కావించాయి. ఓర్నె - ఓడెన్ నదుల నాజీలు తీవ్రంగా ఎదురుదాడులు [illegible] తున్నారు. రోమెల్ స్వయంగా [illegible] లకు నాయకత్వం వహించి నడుపు[illegible] యం మిత్రసేనలదే. ఇటలీలో [illegible] సేనలు నిరాఘాటంగా పురోగ[illegible] తున్నాయి. లెగహారన్, ఫ్లారెన్సు[illegible] లను సమీపించుతున్నాయి.

అన్ని రంగాలలోను ఈ విజయాలు [illegible] మిత ప్రజల తిరుగుబాట్లను ఉత్సా[illegible] స్తున్నాయి. డెన్మార్కులో కార్మి[illegible] జిల్లాలో తిరుగుబాట్లు సమ్మెలు [illegible] మయాయి.

అస్సాం - బర్మారంగం

మిత్రసేనలు కొహిమా - ఇంఫా[illegible] నుండి శత్రువులను తరిమివేసినా, ఇం[illegible] ఇంకా ప్రమాదం తప్పలేదు. ఇం[illegible] ఈశాన్యంగా 35 మైళ్ళలో ఉన్న [illegible] జపాను జులంగావుంది. ఉఖ్రుల్‌కు [illegible] రోడ్లుద్వారా సప్లయిలున్నాయి. [illegible] దానిని వశంచేసికోవాలని మిత్రసేన[illegible] గమించుతున్నాయి ఉఖ్రుల్‌కు ఒకచోట 4 మైళ్లలోకి, మరొకచోట 8 మైళ్ళలోకి మిత్ర సేనలువచ్చాయి ఇంఫాల్‌దక్షిణాన, టాడ్డింరోడ్లనుండి కూడ జపానుకు సప్లయిలు వచ్చిపడుతున్నాయి. ముఖ్యంగా అదనపుసహాయం బిషెనుపూర్ రంగానికి వచ్చింది. ఈ ప్రాంతంలో దిట్టమైన 33 వ జపాను సైన్యం కాచుకొనికూర్చుంది. బిషెన్‌పూర్ సిల్చార్ రహదారి కిరుప్రక్కల కూడా జపానుసేనలు చొచ్చుకుపోయాయి. ముఖ్యంగా దక్షిణంనుండి ఇంఫాల్‌కు ప్రమాదం తగ్గలేదు.

గతవారం కామయింగ్ మన సేనలకు వశమైంది. ఇప్పుడు మొగాంగ్‌కూడ చేతిక్కింది. అందుచే మిచీనాకూడ త్వరలోనే మన సేనలకు చేతిక్కుతుంది. మిచీనా వశమవడంతో, ఉత్తరచైనాతో భూమార్గం ఏర్పడుతుంది. చైనాకు సాయపడటానికి వీలవుతుంది.

3-7-44

— తుమ్మల వెంకటరామయ్య

(2 వ పేజీ తరువాయి)

నాకైనా, గాంధీజీ స్వయం నిర్ణయ హక్కును అంగీకరించి జిన్నాతో చేతులు కలపటం సముచితమైన మార్గం. గాంధీ జిన్నా లిద్దరు కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యుల విడుదలకై నైశ్రేయిపైన బలమైన ఒత్తిడితెచ్చి, కరువుకాటకాలను నిర్మూలించడానికి, సౌసమ్మతాదిని అరికట్టడానికి, జాతీయ సమస్యను పరిష్కరించడానికి పూనుకోవాలి. 'గాంధీ జిన్నాలిరువురు ఒడంబడిక గావించుకొనమంటే' అమెరీ, లిన్‌లిత్‌గో మున్నగువారి కట్టిందన్నమాట: భారత ప్రజల ఉజ్వల భవిష్యత్తు చేకూరిందన్నమాట.

గాంధీజీ ముస్లింలీగ్‌తో ఒడంబడిక చేసుకొని, దేశాన్ని జపాన్ దాడినుండి, ప్రజలను కరువురాక్షసినుండి, కాపాడ్డానికి పునాది వేసినట్లయితే, కేంద్రంలో జాతీయప్రభుత్వం, వివిధరాష్ట్రాలలో సంయుక్త మంత్రివర్గాలు, ఏర్పడ్డానికవకాశం కలుగుతుంది.

ఒరిస్సాలో సెక్షన్ 93

బెంగాల్ తరువాత కరువు రాక్షసికి గురిమైనరాష్ట్రం ఒరిస్సా. కాని, ఒరిస్సాలో వివిధపార్టీలమధ్య ఏకీభావం కుదరక, ఒరిస్సా గవర్నరు 93 వ సెక్షన్ క్రింద అధికారాన్ని తానే స్వీకరించి, పరిపాలన కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ఒరిస్సాలో కరువుసమస్య విషమరూపం దాల్చింది. ఇక అధ్యయులైన పరిపాలనక్రింద పరిస్థితు లెలాఉంటాయో ఊహించుకోవలసిందే. చాలామంది కాంగ్రెసు సభ్యులు జైళ్ళలో ఉన్నందువల్ల పర్లాకిమిడిరాజాకు శాసనసభలో మెజారిటీ వచ్చినమాటనిజమే. అయినా, ఒరిస్సా ప్రజలను కరువునుండి కాపాడటానికి వివిధపార్టీల వారొక ఒడంబడికకు రాజాలకపోయారంటే విచారించవలసిన విషయం. ఇంతవరకు అధికారంలోవున్న మంత్రివర్గంకంటె యీ కొత్త అధ్యయులపరిపాలనే మెరుగని కాంగ్రెసు పార్టీ నాయకుడు విచిత్రానందదాసు ప్రకటిస్తున్నాడంటే, ప్రజల శ్రేయస్సుకంటె పార్టీ వైషమ్యాలు కెంతప్రాధాన్యత యిస్తున్నారో బోధపడగలదు.

(3 వ పేజీ తరువాయి) పొట్టబడిన లక్ష్మణరావుగారు 1923సంవత్సరం జూలైనెల 13వ తేదీనమద్రాసులో శ్రీ త్రిశేషులయిరి. కందుకూరి వీరేశలింగంపంతులుగారు మరణించిన గృహములో అగదిలోనే లక్ష్మణరావుగారు గతించిరి. వారు యిద్దరును ఒకేఆదర్శం, ఆశయంకోసం పనిచేసి, అలక్ష్యమును సాధించుటలోనే జీవితాలను అర్పించిరి. లక్ష్మణరావుగారు మరణించునప్పటికి 48 ఏండ్ల మధ్యవయస్సులోనే యుండిరి. ఔన్నత్యము లోనున్న యితరభాషలవలె ఆంధ్రభాషను జాతీయభాషగా పెంపొందించుటకు లక్ష్మణరావుగారు విజ్ఞానచంద్రికా గ్రంథమండలిని స్థాపించిరి. నేడది నామమాత్రావశిష్టమైనది. వారు విజ్ఞానసర్వస్వం రచింపదలచిరి. వైస్పు గ్రంథములను ప్రకటింపదలచిరి. అవి ఇంకా పూర్తిలేదు. ఈ మహనీయుని ఆదర్శాలను నెరవేర్చుటకు ఆంధ్రమహాజనులు పూనుకొనుట ధర్మంగదా! ఈ 21వ వర్ధంతి సందర్భములో వారికి కృతజ్ఞులయ్యెదరని ఆంధ్రమహాజనులను కోరుతున్నాను.

"జోహార్ సోవియట్ యూనియన్"

"సోవియట్ విజయాలు ఒక్కనాటి అనేకాదు హతమారుస్తాంట. అభివృద్ధి నిరోధక సామ్రాజ్యవాదశక్తులకు కూడా ఇక ముందు నిజమైనశేషంలా చేస్తున్నాయి. సర్వత్రా ప్రజాతంత్ర్యరూపాలకు చేయూతనిచ్చి, ప్రజాసామ్యస్థాపనకు అవకాశాలు కలిగిస్తున్నాయి" ఈ నాదం జూన్ 22 వ తేదీన ఆంధ్రలో అనేక ప్రాంతాల్లో మారుమోగింది. కాట్రేనిపాడు (తూర్పుగోదావరి)లో స్థానిక కాంగ్రెసు ప్రముఖులు శ్రీ అడబాల రామారావుగారి అధ్యక్షతను జరిగిన మహాసభ తీర్మానంలోనే వీరరెడార్మీకి, సోవియట్ ప్రజానీకానికి జోహారులందజేసింది. కమ్యూనిస్టుల, రైతు, కార్మికుల అధ్వర్యాన జరిగిన సభల్లోను ఈ నినాదాలే వెలిబుచ్చి సోవియటుకు జోహారు అర్పించారు.

సోవియట్ యూనియన్ పవిత్రస్వాతంత్ర్య యుద్ధాన్ని ప్రారంభించి మొన్న 22వ తేదీతో మూడేళ్లయిందాయి. ప్రపంచంలో అభివృద్ధి కాములందరూ ఆనాడు ఒక చరిత్రాత్మక దినంగా గడిపారు. విజయవాడలో "రెడార్మీకి జోహారులు" అంటూ ఊరేగింపు సాగింది. తరువాత జరిగినసభలో 400 మంది సభికులు సోవియట్ నిర్వహిస్తున్న ఆమోఘపాత్రను విని ఉత్తేజితులయారు. 22 మొదలు 26 వరకు సోవియట్ చిత్రప్రదర్శన జరిగింది. వందల కొలది స్త్రీ పురుషులువచ్చి, సోవియట్ జీవితాన్ని గురించి తెలుసుకున్నారు.

దురిమెళ్ల (కర్నూలుజిల్లా)లో అపూర్వమైన ఉత్సవం జరిగింది. మూడు జతలఎడ్లను పూన్చిన బండిపైన ఒక ప్రభను నిలిపారు. ప్రియతమ జాతీయనాయకులైన గాంధీ, నెహ్రూ, ఆజాదుల చిత్రపటాలు అమర్చారు. వాటిమధ్య మార్షల్ స్టాలిన్ పటం. ప్రధమైన, సోవియటువిజయాలకు చిహ్నంగా ఎర్రజెండా. పాటలుపాడుతూ, నినాదాలిస్తూ 400 మంది ప్రభవెంటసాగివెళ్లారు. జాతీయ, అంతర్జాతీయ సత్సాంప్రదాయాల చేయూతతో స్వాతంత్ర్యసాధనకు ముందుకుపోదాం అని చాటిందా ఊరేగింపు. ఆనాడు జరిగిన సభలో వేయిమందిసమావేశమయి రెడార్మీని, సోవియట్ప్రజను అభినందించారు. అభినందించినంతమాత్రాన చాలదు - స్వాతంత్ర్య నిరోధక శక్తులను చెండాడుతూ సోవియట్ కలిగిస్తున్న సదవకాశాలను వినియోగించుకొని మనం మనదేశ సమస్యలను పరిష్కరించుకోవాలని ఉపన్యాసకులు ఉద్బోధించారు. తరువాత వైజ్ఞానిక ప్రదర్శనాలు జరిగాయి. బెంగాలు కరువునిధికి విజ్ఞప్తి చేయగా రు 11.10-0 వసూలయింది.

"సోవియట్ యూనియన్ అమోఘమైన ఈ విజయాల నెలా సాధించగలిగింది? అక్కడిప్రజలు అనుభవిస్తున్న సర్వతోముఖ స్వాతంత్ర్యమూ, అక్కడి వివిధజాతులమధ్య ఉన్న అభేద్యమైన ఐకమత్యమే సోవియట్ అజేయ మొనర్చింది" అని బెజవాడలో ఆనాడు జరిగినసభలో శ్రీ జె ఆర్.కె. అన్య (న్యాయవాది) ఉపన్యసించారు. విప్లవానికి పూర్వం వ్యక్తిత్వం లేని అణగారి పడియుండిన రష్యన్ స్త్రీలే ఈనాడుసోవియట్ సమాజంలో నూతన వికాసం పొంది, ఎలాంటి మహోత్తర కార్యాలు సాధిస్తున్నారో కాట్రగడ్డ హనుమాయమ్మగారు వర్ణించారు. స్వయంనిర్ణయ హక్కుతో వివిధజాతులు అనుభవించుతున్న స్వాతంత్ర్యమే నేడు సోవియట్ యూనియన్ లోని జాతీయైక్యతకు, అపూర్వబలానికి కారణమని అబ్దుల్ రహీంగారు ఉపన్యసించారు. సోవియట్ విజయాల ప్రాముఖ్యతను ఇతర ఉపన్యాసకులు స్పష్టపరిచారు.

నెల్లూరులో కమ్యూనిస్టుపార్టీ, యువజన, మహిళ, మునిసిపల్ కార్మిక సంఘాల అధ్వర్యాన జరిగిన సభకు మాజీ మునిసిపల్ చైర్మన్, స్థానిక కాంగ్రెసు ప్రముఖులు ఐన ఆనంచెంచు సుబ్బారెడ్డిగారు అభినందన వందేశాన్ని పంపారు. "మానవజాతి విమోచనకు సోవియట్ పాటుపడుతూంది. ఈకృషి కొనసాగి, త్వరలో ఫలితం పొందగలదని ఆశిస్తున్నా"నని వారన్నారు. నెల్లూరుజిల్లాలో పొటుకూరు, విడవలూరు, అల్లూరు, చెన్నూరు, [illegible] కరంగా సభలు జరిగాయి.

గుంటూరుజిల్లాలో [illegible], సత్తెనపాలెం, పెదపళ్లపూడి, ఉంగుటూరు, చోట్ల సభలు జరిగాయి. కేబ్రోలు(కృష్ణా), చింతలపూడి (ప. గోదావరి)లోను. తూర్పుగోదావరిజిల్లాలో ఏటిక, రామచంద్రపురం, ముంగండలలోను సభలు జరిగాయి.

మిత్రమండలిలో ప్రముఖస్థానం వహించినాజీమూకల్ని జాతగాళ్లను సోవియట్‌కి జోహారులందజేయడానికిసమావేశమవాలనుకుంటే, అడ్డుతగిలే అధికారులు లేకపోలేదు. చిట్టిగుంట (నెల్లూరు జిల్లా) లో జూన్ 22 న సభజరపడానికి సన్నాహాలుచేసుకున్నారు. అయినా కావలి పోలీసు ఇన్‌స్పెక్టరువచ్చి సభను ఆపజేయాలు. పరిస్థితుల విశదీకరించడానికి పోదవరచి సభను యథాప్రకారంగా కొనసాగించరాదు వరా నిర్బంధాలు.

కోవూరు (నెల్లూరుజిల్లా)లో అన్ని ఏర్పాట్లు పూర్తి అయాయి. సభాస్థలంలో ప్రజలు ప్రోగయారు. ఇక కార్యక్రమం ప్రారంభమవుతుందనగా పోలీసులువచ్చి, సభ జరుపడానికి వీలులేదన్నారు. ఎంత చెప్పినా లాభంలేకపోయింది. ఉద్రిక్తమాత్రం చెప్పుకోవచ్చునన్నారు. అదీ ప్రారంభించబోయేసరికి దానినీ ఆపివేశారు.

సోవియట్, చైనా, బ్రిటన్, అమెరికన్ ప్రజల నాయకత్వాన ప్రపంచ ప్రజల స్వాతంత్ర్యోద్యమం ఉరకలేస్తూ ముందుకు సాగుతూంది. తమ మొండికాళ్ళు అడ్డంపెట్టినంతమాత్రాన ఇది ఆగిపోదని ఇలాంటి వారు గుర్తించాలి.

అదనపుపంటకు రైతుల సొంతకృషి

పశ్చిమగోదావరిజిల్లా లింగపాలెం యిసచర్ల గ్రామంలో, 262 యకరాల 88 సెంట్లు బంజరుభూమిని ప్రభుత్వం 1922 లో రైతులకు పట్టామీద ఖాయంచేసి యిచ్చింది. ఆ భూమిని సాగులోకి తీసుకురావడానికి రైతులు గత 22 సంవత్సరాలలో అనేక ప్రయత్నాలు చేశారు. స్థానికాధికారులకు లంచాలు చెల్లించారు, అధ్యాప్పుగా పన్నులు చెల్లించారు, పెట్టుబడులు పెట్టారు. రాయబారాలు నడిపారు. ఇందుకై మొత్తం రు. 15 000 ఖర్చుచేశారు.

ఈప్రయత్నాలన్నీ విఫలం కావడంచూచి, రైతులు నిస్పృహతో కృంగిపోయారు. ఈ పరిస్థితుల్లో స్థానిక రైతుసంఘపర్కర్లు, కమ్యూనిస్టులు అధికాహారోత్పత్తియొక్క ప్రాధాన్యతను గురించి రైతుల్లో ప్రచారం చేశారు. స్వయంకృషివల్ల భూమిని సాగులోకి తీసుకురావచ్చునని నిరూపించారు. చివరకు, ప్రభుత్వ అనుమతిని పొంది, 15-6-44 నుండి 22-6-44 వరకు ఒక పంటకాలువను త్రవ్వి, ఆహారసమస్యను పరిష్కరించడంలో తమ కర్తవ్యాన్ని నెరవేర్చారు. 2 వేలమంది పనిచేస్తేనే గాని పూర్తికానిపనిని, 1 వేయి మంది రైతులు-కూలీలు 8 రోజుల్లో పూర్తిచేశారు. రోజుకు పదకొండుగంటలు చొప్పున పనిచేసి, 2 మైళ్ళు 2 ఫర్లాంగుల పొడవుగల కాల్వను పట్టుదలతోను, ఉత్సాహంతోను, తవ్వి పూర్తిచేయగలిగారు.

ఈ విధంగా లింగపాలెం యిసచర్ల రైతులు-కూలీలు అధికాహారోత్పత్తివల్ల చూపినశ్రద్ధవల్ల అదనంగా సంవత్సరానికి 3000 బస్తాల ధాన్యం పండించుట కవకాశం కలిగింది.

మురుగునీటికాల్వ మరమ్మతు

ఇలాగే, రాజోలుతాలూకా (తూ. గోదావరి) మొగల్లికుదురు గ్రామంలో షుమారు 350 యకరాలభూమికిమురుగునీరు పోయేఅవకాశంలేక. పంటనష్టమవుతూ ఉండేది. గతనెలలో గ్రామ రైతుసంఘంయొక్క ఆధ్వర్యాన రైతులంతా సమావేశమై, తమ సొంతఖర్చుల పైననే మురుగుకాల్వను తవ్వాలని నిశ్చయించుకుంది. రైతుసంఘవాలంటీర్లు గ్రామంలో రు. 200 వసూలుచేసి కాలువను తవ్వించారు. దీనివల్ల షుమారు 600 బస్తాలధాన్యం అదనంగా పండుతుంది.

కాంగ్రెసువాదుల సహకారం

పిఠాపురం ఎస్టేటుకుచెందిన దేవరపల్లి, కొత్తపేట, (తూ. గోదావరి) గ్రామాలకు చెందిన పెంకులపాటి గరువుకాల్వ 4 సంవత్సరాలనుండి మెరకవేసి, పంటభూములకు నీరువప్లయికావడంలేదు. ఈ యేడు మరమ్మతు లేకపోతే, 1000 బస్తాలధాన్యం నష్టమవుతుంది. స్థానిక రైతుసంఘ వర్కర్లు మద్రాసుప్రభుత్వంచే ఆమోదింపబడిన ఇరిగేషన్ చట్టంప్రకారం జిల్లాకలెక్టరుకు, జమీందారుకు ముందుగా నోటీసులిచ్చి, కాల్వ మరమ్మతుకై పూనుకున్నారు. తాలూకా రైతు సంఘాధ్యక్షులును, ప్రముఖకాంగ్రెసువాదియు, అయిన శ్రీవామన బాపన్నగారు యీ కృషికి పూర్తిసహకారంచేసి, యిందుకుసంబంధించిన అన్నిపనులలోను ఉత్సాహంగాపాల్గొన్నారు.

చేపలనష్టం అరికట్టబడింది

కావలితాలూకా, అక్కరాజువారి ఖండ్రిక అనే గ్రామంలో చాలసంవత్సరాలుగా ఒక పెద్దరైతు గ్రామంలో ఉన్న చెరువులో చేపలు పట్టించి, వాటిని పంచేవిషయంలో ఎక్కువ లాభం పొందుతూ ఉండేవాడు. గ్రామస్థులు దీ వద్దతిని వ్యతిరేకించినందున 3 సంవత్సరాలనుండి గ్రామంలో రెండుపార్టీలేర్పడ్డాయి. పట్టిన చేపలు ఎవరికీ చెందకుండా, పాడుచేయటం కూడా జరుగుతోంది. ప్రతి సంవత్సరం యిలా రు. 200 విలువగల చేపలు నష్టమవుతున్నాయి. రైతుసంఘ వర్కర్లు ఈయేడు ఉభయపార్టీలమధ్య సఖ్యతను కుదిర్చి, చేపలన్నీ గ్రామస్థులకు సక్రమంగా పంచబడేటట్లు చేశారు.

వెట్టిచాకిరి అంతమొందింది

ఖమ్మం తాలూకా పమ్మి గ్రామంలో (నైజాం) గ్రామపటేలు మాసుగుంచే వెట్టి చేయించుకొని, వారికి చెందిన 13 యకరముల మాన్యముతాలూకు ప్రతిఫలమును తానే అనుభవిస్తూ ఉండేవాడు. 20 సంవత్సరాలనుండి యిలా జరుగుతోంది. ఈవిషయం తాలూకా ఆంధ్రమహాసభ కార్యకర్తలకు తెలిసి, బాధ్యతగల పెద్దమనుష్యులతోను, పటేల్‌తోను, సంప్రతింపులు జరిపి, మాదుగులకు న్యాయంగా చెందవలసిన ఈనామును తిరిగి యిప్పించేశారు. వెట్టిచాకిరికి స్వస్తి చెప్పబడింది. ఆ భూమిలో పటేలు ఉంచుకున్న పెంటలరీకు రు. 60 మాదుగులు ఇచ్చివేయుట కంగీకరించారు.

చెట్లపైహక్కు రైతులదే

మునగాల రైతులకూ జమీందారుకూ మధ్యజరిగిన ఒడంబడిక ప్రకారం, రైతుల సొంతజిరాయితీ భూములలో 1908 తరువాత పెరిగిన చెట్లన్నీ రైతులవేనని అంగీకరించబడినది. అట్టిచెట్లు యేవేవో నిర్ణయించుటకు 1941లో డిప్యూటీ తహసీల్దారు మునగాలకు వచ్చినప్పుడు జమీందారు సహకారంచేయనందున, సమస్య పరిష్కారం కాకుండా అలాగే ఉండిపోయింది.

ఈ యేడు మునగాల రైతుసంఘ మాజీ కార్యదర్శి వెలిదండ రంగారావుగారు, కలికోవ గ్రామ రైతునాయకుడైన మందపల్లి రామయ్యగారు, వ్యవసాయ పనిముట్లకు తమ సొంత జిరాయితీ భూములలో తాటిచెట్లను కొట్టించారు. జమీందారు పోలీసులకు రిపోర్టుచేశాడు. పోలీసులు చెట్లను స్వాధీనం చేసుకొని, కేసు పెట్టాలని ప్రయత్నించారు. కాని, రైతుల సంఘీభావం చూచి, విరమించుకున్నారు. జనవరి 28 వ తేదీన దారపునేని లక్ష్మీనారాయణ అనే రైతుపైన, అతని పొలంపైన చెట్లు కొట్టారనే నేరం మోపి, పోలీసులు అరెస్టుచేసి, దౌర్జన్యం ప్రయోగించారు. పైఅధికారులకు యీ అక్రమాన్ని గురించి రిపోర్టు చేయగా, వారువచ్చి విచారణచేశారు. సబ్‌ఇన్‌స్పెక్టరు చేసినచర్యలకు మునగాలనుండి అతన్ని ట్రాన్స్‌ఫర్‌చేసి, 4 నెలల వరకు నెలకు రు. 15 చొప్పున జీతం తగ్గించారు. సబ్‌ఇన్‌స్పెక్టరు తాను స్వాధీనంచేసుకున్న చెట్లను తిరిగిఇచ్చివేశారు.

ఈ కథ యిలాజరుగుతూవున్న సమయంలో బెజవాడ డిస్ట్రిక్టు మునసబుకోర్టులో, జిరాయితీభూములలోని చెట్లపైహక్కు రైతులదేనని తీర్పుచెప్పబడింది. మునగాల రైతుసంఘం ఎన్నాళ్ళనుంతో చేస్తూవచ్చిన ఆందోళన యిప్పటికి ఫలించింది.

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet—Bezwada.

END OF ISSUE